
నేటిధాత్రి ® TELUGU DAILY
నిష్పక్షపాత వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం


Scan QR to hear and read this news in our Netidhatri

Sunday 16-6-2024 Pages : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 65 Rs 6.00




# How Can BRS Survive?













- No adjustments and no repair works
- Party boss never understand the reality till party totally sink
- Revival of BRS is not an uphill task
- KCR won't have the spirit like Jagan
- Jagan said immediately after facing the defeat, 'we will come again'
- That is the characteristic nature of a true leader
- BRS boss don't show such confidence
- Age factor also not favour to KCR
- KCR didn't conduct press meet after defeat
- Whatever spoken by either KTR or Harish never becomes the words of KCR
- They are speaking as they like
- After Assembly election they had shown some aggressiveness
- Parliament elections made them to sit flat on the ground with weakness
- During the time of rule BRS leaders never created confidence among the people
- Now with defeat how can they fill confidence among workers?

HYDERBAD,NETIDHATHRI:

Now so many people are expressing their fear about the future of BRS. Especially one section of media is expressing its worrisome on the future of BRS. Unfortunately Telangana media is playing the role of opposition parties. Really speaking BRS is being created on the foundation of agitation. It has been built on the foundation of sacrifices and dedicated for benefits of Telangana. On the agenda of Telangana it fought for fourteen years. Now the media is expressing its doubt on the future of the party and writing stories on the existence of BRS. Those who are keen on explicit their opinions shall know one fact that even in coming hundred years of period nobody can disturb the foundation of BRS. The win and defeat are very common in politics. Even during the time of separate state movement party faced up and downs. Then it was only party of agitation but now it totally transformed into political party. It is wrong to predict the downfall of the party. Any flag will flutter when there is wind. If wind movement stopped, flag remain stand still. At present BRS party is in this position. Reasons are many for this condition. The estimations of any top leader may fail in some times. In democracy people whom they want, such party will come to power and the leaders of such party will become rulers. There is no use of negative stories coming on BRS and on its MLAs. The cooked stories are predicting that 22 MLAs of the party will leave it in search of their political future. All these are false stories. Even all of them left, BRS again sprout from its ground level. This party will definitely look its spring season. We have seen number of political parties those fell from their top position again reached to their original position making their flag to flutter in high wind. The grand old party Congress number of times faced up and downs in the form of defeats and splits but again and again rouse to show its original status. Today the Congress party that we are seeing is not in its original form. It had undergone transformations for number of times. Once Indira Gandhi ruled this country in unprecedented manner and became famous that India is Indira. Even such a strong leader also faced defeat in the hands of people which remain the best example for the power of democracy. If people not interested on any leader, simply they pull down him and gives power to others. This is very common practice in a democracy.

In 1984 the journey of BJP started with two seats. Now it reached to a stage to attain power for third time in consecutive. Congress continues to remain in opposition. This trend may not continue even for BJP. During last elections it got absolute majority on its own but now people made it to depend on other parties to remain in power. Nobody can predict how will be the mood of people changes time to time. During united Andrapradesh rule people kept Chandrababu aside and the same people gave him power during separate Andhra state. Again in 2019 he lost the elections but in 2024, everybody thought of his age and expressed doubt on his revival. What happened? He again became the chief minister of Andhra Pradesh. Likewise Lokesh in 2019 elections lost the Mangalagiri seat but the same people made him victorious with one lakh majority. In Telagnana BRS now lost the power but it does not lost its vote bank. It emerged victorious in 39 Assembly seats. With this we can't expect that BRS will run behind the screen. When people turn against BRS in Assembly elections, KCR not willing to accept the defeat and reluctant to say his thanks to people and returned to his farm house. At the time of Parliament Elections he came out in the name of bus tour. This attitude of KCR doesn't liked by the people. After facing disastrous defeat again he went back to his farm house. Till now he didn't conducted any review meetings on the defeat of party. It seems he doesn't intend to review who the cause for this defeat remain. He never has any consultations with his party leaders. This attitude of KCR causing the party leaders remains in silent. In previous two decades party never experienced such precarious situation. Once, leaders used to wait for KCR at his Pragathi Bhavan. Now no leader present in the premises of his house. During the separate state movement compare to Congress which was in power there prevailed yell at TRS office. KCR house always filled with large number of leaders. In those days farm house totally filled with various leaders but now this same house remain in silent without presence of any leader. Even if you ask anyone to come, the answer will be negative.

Now nobody is willing to hear the word 'car'. Party leaders who are in their local places or in Hyderbad have not showing any interest to visit KCR. No one is present in Telangana Bhavan. Some leaders remain kept their phones in switch off mode and some even changed their phone numbers in the fear of receive a call from Telangana Bhavan. It is learnt that some BRS leaders left the state. Really KCR might not expect such a precarious situation. All these things are happening because of the attitude of KCR. After coming to power he kept aside the leaders who participated in agitation and gave posts to mischievous leaders and gave them political future. Unfortunately KCR didn't show any interest on his stanch followers during Telangana movement. In order to strengthen the party KCR encouraged the senior leaders and neglected the leaders who took part in agitation. This is the greatest mistake committed by KCR. When he was in power, he got the name of 'Chanakya' but it is not real. He committed so many mistakes during his tenure. He didn't give any preference to Ponguleti Sudhakar Reddy who is strong leader and encourated Puvvada Ajaykumar. Now Ponguleti distanced away from the party. Even if you reconcile yourself by saying BRS never has foot hold in Khammam, now it lost its total future in the district. Now nobody is willing to move along with KCR. Even in Adilabad KCR encouraged Indrakaran Reddy who left the party in search of his political future. In Warangal KCR also lost Rajaiah like strong and obedient leader by keeping him in distance. He gave tickets for two times to Danam Nagender who previously demanded to make Hyderabad as Union Territory. He is also against the formation of Telangana. What happened now? He also left the party and every day he used to scold KCR and KTR like anything. Like that the mistakes committed by KCR now putting him in trouble.

Now KCR is not in a position to respond for any political happenings. At present party reputation reached to the level of ground. Still there is no movement in KCR because he lost interest on politics. He has no habit of requesting the people. He always made the leaders move around him. He has only one talent to scold other as he like. Now BRS lost its reputation in the state. BRS leaders are not showing any devotion or fear of KCR. At this juncture KCR shall come into the masses. Like Jagan he shall take bold decisions. Unfortunately he is not doing any such things. On the day when his party defeat confirmed, Jagan conducted press meet and questioned the people, what is the reason to bring down him from power. When the attacks of TDP leaders are being continued, Jagan giving assurance to his party leaders and continue to stand behind them. He also consoled the party cadre that even YSRCP lost the election, vote bank still left intact. Jagan also assured that he will come to those party workers who are facing atrocities in the hands of TDP leaders. Such type of qualities is required for any leader. Coming to the people only at the time of election is an attitude not acceptable to the people. Till recent KTR received appreciations from all sections of leaders but now he is facing serious allegations. Why this has been happening? Now the time for KTR to retrospect and has the responsibility to give answers to the allegations coming against him. Remaining in silence is not answer. It gives wrong signals to his opponents. Now Congress party constantly attacks on him with allegations regarding to lands and others. Congress now resorts to put cases against him on sheep and buffalo scams. People believed the allegations made by Congress; BJP is the main cause for the defeat of BRS. Party lost Assembly and Parliament elections. Still KCR is not willing to come out and tour around Telangana. People won't give respect as like in the period of agitation. It required to do politics which are acceptable to people. Then only they keep their belief on party.

# నేటిధాత్రి

నిష్పక్షపాత వార్తల నిజరూపం

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 16-06-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 65 రూ॥ 6.00







# అనిత..

# ద హోం మినిస్టర్!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- పంతం నెగ్గింది...కలగన్నట్లే హోం మంత్రి పదవి వచ్చింది.
- పదేళ్ల క్రితం టీచర్.
- రాజకీయాలలోకి 2014 లో రాకెట్ లా దూసుకొచ్చారు.
- మొదటి సారి పాయకరావుపేట నుంచి ఎమ్మెల్యే అయ్యారు.
- అవమానం పొందిన చోటే మర్యాదలు పొందుతున్నారు.
- అడ్డుకున్న చోటే అధికారం చెలాయిస్తున్నారు.
- కాలానికే సమాధానం చెబుతున్నారు.
- ప్రతిపక్షంలో వుండి వైసిపిని చెడుగుడు ఆడుకున్నారు.
- ఇప్పుడు వైసిపి అంతు చూసే పనిలో వున్నారు.
- వైసిపి నేతలను శంకరగిరి మాణ్యాలు పట్టించనున్నారు.
- టిడిపి పోలిట్ బ్యూరో మెంబరయ్యారు.
- తెలుగు మహిళా అధ్యక్షురాలయ్యారు.
- ఇప్పుడు మళ్లీ రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు
- ఆ వెంటనే "అనిత అనే నేను".

అని మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు

12లో







నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY




20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్




ఆదివారం 16-06-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 65 రూ॥ 6.00


# బీఆర్ఎస్ బతికి బట్టకట్టేదెట్లా!








ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

- సర్దుబాటు లేదు...దిద్దుబాటుకు దిక్కు లేదు!!
- నిండా మునిగితేగాని అధినేతకు అర్థం కాదు.
- బీఆర్ఎస్ కోలుకోవడం పెద్ద కష్టం కాదు!
- జగన్ స్పిరిట్ కేసిఆర్‌లో లేదు.
- ఓడిన మరునాడే మళ్ళీ వచ్చేది మనమే అన్నాడు.
- అదీ నాయకుడికి వుండే లక్షణం.
- బీఆర్ఎస్ అధినేతకు ఆ నమ్మకం లేదు.
- వయసు కూడా కేసిఆర్‌కు సహకరించకపోవచ్చు.
- ఓడిపోయినా కనీసం మీడియా ముందుకు రాలేదు.
- కేటిఆర్, హరీష్‌లు ఎన్ని మాట్లాడిన అధినేత మాటకాదు.
- ఎవరికి ఇష్టమొచ్చినట్లు వాళ్లు మాట్లాడుతున్నారు.
- అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే దూకుడు ప్రదర్శించారు.
- పార్లమెంటు ఎన్నికల తర్వాత చతికిలపడ్డారు.
- పాలించినప్పుడు ప్రజలకు నమ్మకం కలిగించలేదు.
- ఓడిపోయి క్యాడర్‌కు ధైర్యం నింపడం లేదు.




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


హైదరాబాద్,నేటిధాత్రి:

బీఆర్ఎస్ బతికెదెట్లా? అని ఇటీవల చాలా మందికి దిగులు పట్టుకున్నది. అందులో ముఖ్యంగా ఓ సెక్షన్ ఆఫ్ మీడియా అయ్యో..బిఆర్ఎస్ పరిస్దితి ఏమిటనీ ఎంతో దిగాలు చెందుతున్నది. సహజంగా ప్రత్యర్థి రాజకీయ పార్టీలు పోషించాల్సిన పాత్రను ఇటీవల మీడియా పోషిస్తోంది. ఇదే తెలంగాణ దౌర్భాగ్యం. బిఆర్ఎస్ పార్టీ త్యాగాల పునాదుల మీద నిర్మాణమైన పార్టీ. ఉద్యమ రూపం నుంచి ఎదిగిన పార్టీ. ఉద్యమం కోసమే పురుడు పోసుకున్న పార్టీ. తెలంగాణ ప్రయోజనాల కోసమే పుట్టిన పార్టీ. తెలంగాణ పోరును జెండాగా, ఎజెండాగా చేసుకొని రెపరెపలాడిన పార్టీ. జై తెలంగాణ అంటూ పద్నాలుగు సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసిన పార్టీ. అలాంటి పార్టీ ఏమౌతుంది? ఎలా వుంటుంది? ఇంకా ఏం చేస్తుంది? ఎలా మనగలుగుతుంది?అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. ఇప్పుడే ఆకాశం విరిగి పడినట్లు చేస్తున్నారు. ఇంకా వంద సంవత్సరాలైనా బిఆర్ఎస్ పునాదులకు ఢోకా లేదు. రాజకీయాల్లో గెలుపోటములు సహజం. ఉద్యమ సమయంలోనే ఉద్దాన పతనాలను చూసి ఎదుర్కొని నిలదొక్కుకున్న పార్టీ బిఆర్ఎస్. అప్పుడు కేవలం ఉద్యమ పార్టీయే. ఇప్పుడు ఫక్తు రాజకీయ పార్టీ. ఇప్పుడు పార్టీ పార్టీ కుంగిపోతుందనుకోవడం భ్రమ. ఏ జెండా అయినా గాలి వున్నప్పుడు రెపరెపలాడుతుంది. గాలి లేనప్పుడు కొంత నిస్తేజంగా వుంటుంది. ఇప్పుడూ అదే పరిస్దితిలో వుంది. అందుకు కారణాలు అనేకం వున్నాయి. అందుకు దారి తీసిన పరిస్దితులు కూడా ఎన్నో వున్నాయి. ఎంత పెద్ద నాయకుడైనా అంచనాలు తప్పొచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎవరిని కోరుకుంటే వాళ్లే నాయకులౌతారు. పాలకులౌతారు. ప్రజల తీర్పే ఎవరికైనా శిరోదార్యం. అందువల్ల బిఆర్ఎస్‌కు ఇప్పటికిప్పుడు ఏదో అవుతుంది. పార్టీ ఖాళీ అవుతుంది. 22 మంది ఎమ్మెల్యేలు జారిపోతు న్నారు. అంటూ వచ్చే కథనాల తో ఒరిగేదేమీ లేదు. ఒక వేళ అందరూ వెళ్లినా మళ్లీ చిగురించే పార్టీ బిఆర్ఎస్. మళ్లీ నిండు వసంతం చూసే పార్టీ బిఆర్ఎస్. ఇది నూరుపైసల నిజం. చరిత్రలో రాజకీయ వ్యవస్థలు ఎదిగి, కుంగి, మళ్లీ జెండా ఎగురవేసిన పార్టీలు అనేకం వున్నాయి. కాంగ్రెస్ లాంటి పార్టీ అనేకసార్లు చీలికలు పీలికలై ఇప్పటికీ కొనసాగుతోంది. నిజానికి ఒకప్పటి కాంగ్రెస్ నేడున్నది కాదు. ఇండియా అంటే ఇందిరాగాంధీ. ఇందిరాగాంధీ అంటే ఇండియా అన్న పేరును సార్ధకం చేసుకున్న ఇందిరా గాంధీనే ఓడించిన ప్రజాస్వామ్య వ్యవస్థ మనది. ప్రజలకు నచ్చకపోతే ఎంత పెద్ద నాయకుడినైనా పక్కన పెడుతుంది. మళ్లీ నిలబెడుతుంది. ఎమర్జెన్సీ తర్వాత కాంగ్రెస్‌ను పాతాళా నికి పంపించిన దేశ ప్రజలే మళ్లీ ఇందిరాంధీని మళ్లీ గెలిపించారు. ఇది ప్రజాస్వామ్యంలో సహజం.

## 1984లో వచ్చిన బిజేపి రెండు సీట్లతో మొదలైంది.

ఇప్పుడు మూడోసారి కేంద్రంలో హాట్రిక్ విజయాన్ని అందుకున్నది. కాంగ్రెస్‌ను మూలకు నెట్టేసింది. హాట్రిక్ విజయాలు 130 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీకే సాధ్యం కాలేదు. ఇదే గెలుపు పరంపర బిజేపికి కొనసాగుతుందని కూడా చెప్పలేం. గత రెండు ఎన్నికల్లో బిజేపికి మంచి మెజార్టీ ఇచ్చిన ప్రజలు, ఇప్పుడు ఇతత పార్టీల మీద ఆధారపడేలా తీర్పిచ్చారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ గొప్పగా గెలిపిస్తారో..పక్కన పెడతారో చెప్పలేం... ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు పాలనును వద్దనుకున్న ప్రజలే, విభజత ఆంధ్రప్రదేశ్ మళ్లీ ఎన్నుకున్నది. ఆ తర్వాత వచ్చిన 2019 ఎన్నికల్లో ఘోరంగా ఓడించింది. మళ్లీ 2024 ఎన్నికల్లో చంద్రబాబును అఖండ మెజార్టీతో గెలిపించుకున్నది. 2019 ఎన్నికల్లో ఓడిపోయిన తెలుగుదేశం పార్టీ పని అయిపోయిందన్నారు. చంద్రబాబు వయసు మీదపడిపడిందన్నారు. లోకేష్‌కు పప్పు అన్నారు. కాని ఏమైంది. అదే లోకేష్‌ను గత ఎన్నికల్లో మంగళగిరిలో ఓడించి, ఇప్పుడు లక్ష మెజార్టీతో గెలిపించుకున్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి అత్తెసరు మార్కులేం రాలేదు. బలమైన ప్రతిపక్షంగా ప్రజలు తీర్పిచ్చారు. ముప్పై తొమ్మిది స్దానాలలో గెలిపించారు. అంత మాత్రాన ఆ పార్టీ కనుమరుగౌతుందనుకోవడం కల్ల. కాకపోతే బిఆర్ఎస్ వరస తప్పులు చేస్తోంది. శాసన సభ ఎన్నికలు పూర్తయిన తర్వాత ప్రజల తీర్పును కేసిఆర్ స్వాగతించలేదు. ప్రజలకు కృతజ్ఞత చెప్పలేదు. ఓడిన తర్వాత మళ్లీ ఫామ్ హౌజ్‌కు వెళ్లిపోయాడు. మళ్లీ పార్లమెంటు ఎన్నికల వేళ బస్సు యాత్ర అంటూ వచ్చారు. ఇలాంటివి తెలంగాణ ప్రజలకు నచ్చడం లేదు.పార్లమెంటు ఎన్నికల్లో గోర పరాభాన్ని చవిచూసిన తర్వాత మళ్లీ కేసిఆర్ ఫామ్ హౌజ్‌కు చేరుకున్నారు. కనీసం పార్టీ ఎందుకు ఓడిపోయింది. ప్రజలు ఎందుకు తిరస్కరించారు. ఎక్కడ పొరపాటు జరిగింది. తన వల్ల పార్టీ కుదేలైందా? లేక పార్టీ నాయకుల మూలంగా నష్టం వాటల్లిందా? అన్నదాని మీద ఎలాంటి సమీక్ష లేదు. నాయకుల సంప్రదింపులు లేవు. దాంతో పార్టీలో కొంత నిస్తేజం ఆవహించింది నిజం. బిఆర్ఎస్‌ను నిశీది వెంటాడింది. పార్టీ చీకటిమయమైంది. గడచిన రెండు దశాబ్దాల కాలంలో ఇలాంటి పరిస్ధితి ఏనాడు లేదు. ఒకప్పుడు పిలవకున్నా వచ్చి పడిగాపులు కాసిన నాయకులు ఇప్పుడులేరు. రారు. ఉద్యమ సమయంలో కూడా అప్పుడు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ కన్నా, బిఆర్ఎస్ కార్యాలయం వద్దే సందడి వుండేది. కేసిఆర్ ఇంటి దగ్గరే జనాలుండేవారు. ఫామ్ హౌజ్ ఎప్పుడూ నేతలతో నిండిపోయేది. ఇప్పుడు కేసిఆర్ ఎక్కడున్నా వచ్చేందుకు ఎవరు లేరు. రమ్మన్నా వచ్చేందుకు సిద్దంగా లేరు.

## కారు అన్న పదమే వినేందుకు ఎవరూ ఇష్టపడడం లేదు.

తెలంగాణ భవన్ వైపు తొంగిచూసే నాథుడు లేడు. నాయకులు జిల్లాల్లో వున్నా, హైదరాబాద్‌లో వున్నా కేసిఆర్ వద్దకు వెళ్లాలన్న ఆలోచన చేయడం లేదు. ఎక్కడ పిలుపొస్తుందో అని సెల్‌ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకుంటున్నారట. కొత్త నెంబర్లు తీసుకొని వాడుకుంటున్నారట. చాల మంది తెరాస నాయకులు రాష్ట్రంలోనే లేరని సమాచారం. ఇలాంటి పరిస్ధితి వస్తుందని కేసిఆర్ కలలో కూడా ఊహించి వుండడు. కాని అదంతా కేసిఆర్ స్వయం కృతాపరాధం. ఉద్యమ సమయంలో తమ భుజాల మీద పార్టీని మోసిన ఉద్యమ కారులు అధికారంలోకి వచ్చిన తర్వాత పనికి రాలేదు. కేసిఆర్‌ను ప్రత్యక్ష్యంగా నోటికి ఎంత వస్తే అంత తిట్టిన నేతలను ఆయన అక్కున చేర్చుకున్నారు. పక్కన కూర్చోబెట్టుకున్నారు. పదవులిచ్చి గౌరవించాడు. వారికి రాజకీయ భవిష్యత్తు కల్పించాడు. ఉద్యమ కాలంలో కేసిఆర్ వెన్నంటి వున్న నాయకులు ఎంతో మంది వున్నారు. వాళ్లెవరూ కేసిఆర్ కళ్లకు కనిపించలేదు. అధికారంలో వున్నప్పుడు నాయకులను తయారు చేయడం పెద్ద సమస్య కాదు. కేసిఆర్ మాత్రం పార్టీ బలోపేతం కోసం సీనియర్ నాయకులను ప్రోత్సహిస్తూ వచ్చారు. వారికి ప్రాదాన్యత కల్పించారు. ఉద్యమకారులను పక్కన పెట్టారు. ఇది కేసిఆర్ చేసి అతి పెద్ద పొరపాటు. అన్నీ నాకే తెలుసు అనుకునే కేసిఆర్ కాలం కలిసొచ్చి అపర చాణక్యుడు అని కీర్తంపబడ్డారే గాని, రాజకీయాలను ఔపోసాన పట్టడం ఆయనకు తెలియదని అనేక సార్లు రుజువైంది. తర్వాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లాంటివారిని పార్టీలోకి తీసుకొని వారిని పక్కన పెట్టారు. పువ్వాడ అజయ్ బలమైన నేతగా భావించి ఆయనను కీలకం చేశారు. దాంతో కనీసం చెప్పుకోవడానికైనా వున్న నేతలు కూడా లేకుండాపోయారు. బలమైన నేత పొంగులేటి దూరమయ్యాడు. కాకపోతే ఖమ్మంలో అప్పుడూ లేదు..ఇప్పుడూ లేదు. అని సరిపెట్టుకున్నా, ఇక భవిష్యత్తు కూడా లేదని మాత్రం ఇప్పటికైనా తెలుసుకోవాలి. ఇప్పటికిప్పుడు కేసిఆర్‌తో నడిచేందుకు ఎవరూ సిద్దంగా లేరు. ఆదిలాబాద్ జిల్లాలో కూడా అలాగే ఇంద్రకరణ్ రెడ్డి లాంటి వారికి ప్రాధాన్యత కల్పించారు. పార్టీ ఓడిపోయాగానే వెళ్లిపోయాడు. వరంగల్ జిల్లాలో నమ్మిన బంటులా వున్న రాజయ్యను దూరం చేసుకున్నాడు. తెలంగాణ వ్యతిరేకి, హైదరాబాద్‌ను యూటీ చేయాలిన డిమాండ్ చేసిన దానంకు రెండుసార్లు టికెట్ ఇచ్చారు. ఇప్పుడేమైంది. ఆయనకూడా పార్టీని వీడివెళ్లిపోయాడు. అంతే కాదు నిత్యం కేసిఆర్‌ను, కేటిఆర్‌ను తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నాడు. ఇలా కేసిఆర్ చేసిన తప్పులే ఇప్పుడు ఆయన మెడకు చుట్టుకున్నాయి.

## పార్టీ ఓడినా, పార్లమెంటు ఎన్నికల్లో ఒక్కసీటు రాకపోయినా కేసిఆర్‌లో చలనం లేదు. స్పందన లేదు.

పార్టీ ఏమైతుందో అన్న ఆందోళన కనిపించడం లేదు. అంటే ఆయన నిండు కుండ అని కాదు. రాజకీయాలపై ఆయను ఆసక్తి పోయింది. ప్రజలను బ్రతిమిలాడడం ఆయనకు తెలియదు. ప్రజలను దూషించడమే తెలుసు. పార్టీ నేతలు నిరంతరం తన చుట్టూ ప్రదక్షిణాలు చేయాలనుకునే రకం. కాని ఇప్పుడు తెలంగాణలో బిఆర్ఎస్‌కు అంత సీన్ లేదు. కేసిఆర్‌పై బిఆర్ఎస్ నేతల్లోనూ అంత భయం లేదు. ఆయనంటే భక్తి కూడా లేదు. ఇలాంటి సమయంలో కేసిఆర్ మళ్లీ ప్రజల్లోకి రావాలి. కాని ఆ పని చేయడంలేదు. ఈ విషయంలో ఏపి మాజీ ముఖ్యమంత్రి జగన్‌లాగా నిర్ణయాలు తీసుకోగలగాలి. ఓడిపోయిన రోజే మీడియా ముందుకు వచ్చిన జగన్ ప్రజలు ఎందుకు ఓడించారని ప్రశ్నించారు. తాను ఏం తక్కువ చేశానన్నారు. టిడిపి పార్టీ నాయకులు వైసిపి నేతలను టార్గెట్ చేస్తుంటే, నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. నేనున్నానంటూ ధైర్యం నూరిపోస్తున్నారు. త్వరలోనే మళ్లీ ప్రజల్లోకి వస్తానని ప్రకటించారు. పాదయాత్ర చేసిన సమయంలో వున్న జోష్ నాలో ఇంకా వుందన్నారు. ఐదేళ్లు చూస్తుండగానే గడిచిపోయాయి. ఇప్పుడు కూడా ఐదేళ్లు అలాగే గడిచిపోతాయి. వైసిపికి సీట్లు తక్కువ వచ్చినా, ఓట్లు తక్కువేం రాలేదని కార్యకర్తలకు మనో ధైర్యం నింపారు. ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్యకర్తల దగ్గరకు నేరుగా వస్తానన్నారు. పార్టీని కాపాడుకోవాలనుకున్న నాయకుడు చేయాల్సిన పని. కాని ప్రజలకు దూరంగా వుంటూ ఎన్నికల సమయంలో మాత్రమే వస్తా అంటే ప్రజలు ఆహ్వానించకపోవచ్చు. అందువల్ల ఇప్పటిప్పుడు బిఆర్ఎస్‌కు వచ్చిన నష్టమేమీ లేకపోయినా, నాయకుల భరోసా అవసరం. వర్కింగ్ ప్రెసిడెంటుగా నిన్నటిదాకా అందరి చేత శభాష్ అనిపించుకున్న కేటిఆర్ ఇప్పుడు ఎందుకు విమర్శలపాలౌతున్నాడో తెలుసుకోవాలి. తనను తాను ఆత్మపరిశీలన చేసుకోవాలి. వివాదాలకు మూల కేంద్రం కేటిఆరే అన్న ఆరోపణలు ఎందుకు వస్తున్నాయి. అధికారంలో వున్నప్పుడు వచ్చిన ఆరోపణలు, భూముల వ్యహారంలో కేటిఆర్‌పై వస్తున్న విమర్శలకు సమాధానాలు చెప్పుకోవాల్సిన అవసరం వుంది. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టాల్సిన బాధ్యత నాయకుడిగా కేటిఆర్‌పై వుంది. మౌనం ఎప్పుడూ సమాధానం కాదు. అర్ధాంగీకారమే అవుతుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులపై తప్పులు వెతుకుతోంది. అన్ని పథకాలలో అవినీతి జరిగిందనే ఆరోపణలు చేస్తోంది. గొర్రెల స్కాం. బర్రెల స్కామ్ అంటూ రకరకాల కేసులను నమోదు చేస్తోంది. వాటిపై వివరణ ఇచ్చుకోకపోతే ప్రజలు కూడా దోషులుగానే చూస్తారు. ప్రభుత్వ ఆరోపణలపై స్పందించకపోతే ప్రజలు బిఆర్ఎస్ నాయకులను అవినీతి పరులుగానే చూస్తారు. ఇప్పటికే కాంగ్రెస్ , బిజేపి పార్టీలు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నిజమే అని నమ్మడం మూలంగానే శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోయింది. పార్లమెంటు ఎన్నికల్లో తుడిచిపెట్టుకుపోయింది. అయినా బైటకు రాకపోతే ఎవరూ ఏంచేయలేదు. ప్రజలు ఉద్యమ సయమంలో నాయకుడిగా నెత్తిన పెట్టుకున్నట్లు ఇప్పుడు పెట్టుకోరు. రాజకీయాలను రాజకీయాలుగానే చూస్తామని చెప్పడం కాదు. ప్రజలకు విశ్వాసం కల్గించే రాజకీయాలు చేయాలి. అప్పుడే నమ్ముతారు. విశ్వసిస్తారు. ఆలోచించుకోండి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్ స్కాన్ చేయ్యండి


నిర్భయమైన వార్తల నిజరూపం
నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

ఆదివారం 16-06-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 65 రూ॥ 6.00

# రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్

## జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ లేఖ



**హైదరాబాద్, నేటిధాత్రి :** విద్యుత్ కొనుగోలు, పవర్ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో అన్ని రకాల చట్టాలు, నిబంధనలు పాటిస్తూ ముందు కెళ్లామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర అనుమతులు సాధిస్తూ ముందుకెళ్లామని చెప్పారు. ఈఆర్సీ సంస్థల ం వెలువరించిన తీర్పులపై కమిషన్లు వేయకూడదన్న విషయం కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. కమిషన్ చట్టవిరుద్ధమని ప్రభుత్వానికి సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విరుద్ధమని చెప్పారు. రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. విద్యుత్ కొనుగోలు విషయంలో జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ వివరణ ఇచ్చారు. ఈమేరకు కమిషన్‌కు 12 పేజీల లేఖ రాశారు.

'రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యుత్ రంగం సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. కరెంటు సరిగా లేక లక్షలాదిగా వ్యవసాయ పంపుసెట్లు కాలిపోయిన పరిస్థితి. పారిశ్రామిక రంగంలో ప్రతి వారంలో కొన్ని రోజులు పవర్ హాలిడే ప్రకటించారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు ఏమాత్రం సరిపోదు. తెలంగాణ విద్యుత్ పంపిణీ వ్యవస్థ పటిష్ఠానికి నిర్మాణాత్మక చర్యలు తీసుకున్నాం. అన్ని రకాల అనుమతులు పొంది ముందుకు పురోగమించడం జరిగింది. రాజకీయ కక్షతో తనను, అప్పటి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాల్జేయడానికే కమిషన్ వేశారు. మా ప్రభుత్వం గణనీయ మార్పుతో కరెంటు ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. మా మార్పును తక్కువ చూపించేందుకే ప్రభుత్వ ప్రయత్నాలు.

పత్రికా విలేకఖరుల సమావేశంలో కమిషన్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడింది. విచారణ అనేది ఒక పవిత్రమైన బాధ్యత. ఇరుపక్షాల మధ్య మధ్యవర్తిగా నిలిచి నిజాలు నిగ్గుతేల్చాలి. అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు వెల్లడించాలి. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలని మాట్లాడుతున్నట్లుంది. ఇప్పటికే నష్టం జరిగినట్లు.. ఆర్థిక నష్టాన్ని లెక్కిస్తున్నట్లు మీ మాటలు ఉన్నాయి. మీ విచారణలో నిష్పాక్షికత ఎంతమాత్రం కనిపించట్లేదు. నేను మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉ ండదు. మేం చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని వైదొలిగితే మంచిది. మీరు కమిషన్ బాధ్యల నుంచి వైదొలగాలని వినయపూర్వకంగా కోరుతున్నా' అంటూ కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు.



# భట్టికి సీఎం రేవంత్ బర్త్‌డే శుభాకాంక్షలు

**హైదరాబాద్, నేటిధాత్రి :** తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. భగవంతుడు మీకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో నిమగ్నమై రాష్ట్రాభివృద్ధికి మరింత కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అటు ప్రజా భవన్ లో భట్టి విక్రమార్క పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యుల సమక్షంలో 50 కిలోల కేకును డిప్యూటీ సీఎం కట్ చేశారు. పార్టీ శ్రేణులు అభిమానుల రాకతో ప్రజాభవన్ పరిసర ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి. అంతకుముందు ప్రజా భవన్ లోని పోచమ్మ దేవాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి భట్టి విక్రమార్క పూజలు చేశారు. పలువురు మంత్రులు, అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.




# 'ఇదేం ప్రభుత్వం'

## కాంగ్రెస్ పాలనపై సీనియర్ నేత వీహెచ్ అసహనం

**హైదరాబాద్, నేటిధాత్రి :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనపై ఆ పార్టీ సీనియర్ నేత వీ హన్మంతరావు తీవ్ర అసహనం వెలిబుచ్చారు. రెవెన్యూ శాఖలో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఏం ప్రభుత్వం ఇది' అంటూ అసంతృప్తి వెళ్లగక్కారు.

కాంగ్రెస్ పాలనలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్ పనితీరుపైన.. సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి వ్యవహారశైలిపైన వీహెచ్ అసహనం వ్యక్తం చేశారు. ఓ పనికి సంబంధించి తాను, కోదండరెడ్డి స్వయంగా రెవెన్యూ కార్యాలయానికి వెళ్లినా సిబ్బంది సరిగా స్పందించడం లేదని చెప్పారు.



# టీటీడీ కొత్త ఈవోగా జె.శ్యామలరావు నియామకం

**తిరుపతి, నేటిధాత్రి :** తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఈవోగా జె.శ్యామలరావు నియమితులయ్యారు. ప్రస్తుతం ఈవోగా ఉన్న ధర్మారెడ్డిని ఏపీ ప్రభుత్వం తొలగించింది. దీంతో ఆయన సెలవుపై వెళ్లిన విషయం తెలిసిందే. శ్యామలరావు ప్రస్తుతం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన ఎమ్మెల్యే వినోద్

**హైదరాబాద్, నేటిధాత్రి :** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. బట్టి విక్రమార్క పుట్టినరోజు పురస్కరించుకొని ఆయనకు ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజల కోసం నిరంతరం పోరాడే యోధుడు బట్టి నూరేళ్ల జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ఘనంగా బోనాల జాతర నిర్వహణ

## ఏర్పాట్లపై సమీక్షించిన మంత్రులు




**హైదరాబాద్, నేటిధాత్రి :** వచ్చే నెల జూలైలో జరగబోయే బోనాల జాతరను ఘనంగా జరిపించేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతుంది. జూబ్లీహిల్స్ ఎంసీహెచ్ఆర్ డిలో బోనాల పండుగ ఏర్పాట్లపై రివ్యూ మీటింగ్ జరిగింది. ఆషాఢ మాసం బోనాలు పండుగ ఘనంగా ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం అన్ని శాఖలతో మీటింగ్ జరిగింది. దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్ ,వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఆషాఢ మాసం బోనాల జాతర ను విజయవంతం చేసుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలు , శాంతి భద్రతలు ,దేవాలయాల వద్ద భక్తులకు చేయాల్సిన ఏర్పాట్లు తదితర అంశాల పై సమీక్షా సమావేశంలో చర్చించారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయలేదు కానీ.. ఆరు స్కాంలు చేసింది

## కాంగ్రెస్ సర్కార్‌పై క్రిశాంక్ ఫైర్




**హైదరాబాద్, నేటిధాత్రి :** కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా ఆరు నెలల్లో ఆరు స్కాంలకు పాల్పడిందని బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో క్రిశాంక్ మీడియాతో మాట్లాడారు. బియ్యం స్కాం, లిక్కర్ స్కాం, ఫ్లై యాష్ స్కాంలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిందని విమర్శించారు. జనవరి 11న ఆర్టీసీ డిజిటల్ టిక్కెట్ల కోసం ఇచ్చిన టెండర్‌ను రద్దు చేసి.. ఆఫ్‌లైన్ టెండర్‌ను తీసుకువచ్చారని మన్నె క్రిశాంక్ అన్నారు. ఎన్ని సంస్థలు వచ్చాయి, ఎంత అమౌంట్‌కు కోట్ చేశారో చెప్పలేదని తెలిపారు. గుట్టుచప్పుడు కాకుండా ఛలో మొబిలిటీ అనే సంస్థకు టెండర్‌ను కట్టబెట్టారని విమర్శించారు. ఆర్టీసీ టిక్కెట్ కమీషన్ నేరుగా ఆ కంపెనీ ఖాతాలోకి వెళ్తుందని అన్నారు. కాంట్రాక్టు గురించి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎందుకు గోప్యత పాటించారని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 13,200 మిషిన్స్ కొనుగోలు చేశారు.. ప్రతి టిక్కెట్ కమీషన్ కంపెనీకి వెళ్తుందని క్రిశాంక్ ఆరోపించారు. ఈ కమీషన్‌లో పొన్నం ప్రభాకర్ వాటా ఎంత అని నిలదీశారు. ప్రశ్నిస్తే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసుల ప్రభుత్వంగా మారిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో టెండర్ల ప్రక్రియ ఓపెన్‌గా జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిపై ప్రశ్నిస్తే ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం అంటూ డైవర్ట్ చేస్తున్నారని అన్నారు. రవాణా శాఖలో అవినీతిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని కోరారు.




# చట్టవిరుద్ధ పోడును అంగీకరించం

- అధికారులపై దాడులను క్షమించం
- అధికారులతో సమీక్షించిన మంత్రులు

**హైదరాబాద్, నేటిధాత్రి :** వ్యవసాయం పేరుతో పోడు చట్టాలకు విరుద్ధంగా పోడు భూములను సాగుచేసే వారిపై కఠిన చర్యలు తప్పవని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. పోడు రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా, వారి ఉపాధికి భంగం కలుగకుండా, అటవీశాఖ మార్గదర్శకాలను అనుసరిస్తూ అధికారులు పోడు భూముల రక్షణకు కృషి చేయాలని ఆమె ఆదేశించారు. అదే సమయంలో పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతు కుటుంబాలు సున్నిత పరిస్థితుల్లో అటవీశాఖ అధికారులకు ఎలాంటి హాని తలపెట్టవద్దని, ఆపై క్రమశిక్షణ చర్యలకు గురికావద్దని హెచ్చరిక చేశారు. శనివారం సచివాలయంలో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో పోడు భూముల సమస్యలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్, అడిషనల్ సెక్రెటరీ ప్రశాంతి, డిప్యూటీ సెక్రెటరీ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పోడు రైతుల హక్కులను కాపాడటంలోనూ, అదే సమయంలో అటవీశాఖ భూములను కాపాడే అధికారులకు రక్షణ కల్పించడంలోనూ ప్రభుత్వం సమన్వయంతో ముందుకు సాగుతున్నదని మంత్రి సురేఖ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ఏళ్లుగా పోడు భూములను సాగుచేసుకుంటున్న రైతు కుటుంబాల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, వ్యవసాయం పేరుతో మార్గదర్శకాలకు, చట్టాలకు విరుద్ధంగా కొత్తగా పోడు భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు చేపట్టాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం కాల్పోల్ గ్రామంలో ఎఫ్ఆర్ఓ, సెక్షన్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్లపై గిరిజనులు చేసిన దాడిని ఆమె ప్రస్తావించారు. ప్రజల ప్రయోజనాలకు ఎంత ప్రాధాన్యం ఇస్తామో.. రాష్ట్ర అటవీ సంపద, సహజ వనరుల పరిరక్షణకు అంతే ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు.

# త్వరలో వైద్యారోగ్యశాఖలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ల పోస్టుల భర్తీ..!



**హైదరాబాద్, నేటిధాత్రి :** తెలంగాణ ప్రభుత్వం వివిధ ఆసుపత్రులు, విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీపై దృష్టి సారించింది. ప్రతి వర్షాకాలం రాష్ట్రంలో డెంగీ, ఇతర విష జ్వరాలు ప్రబలుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. దీంతో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ల విడుదలకు రంగం సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ల కొరత ఎక్కువగా ఉంది. సమస్యను అధిగమించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సివిల్ అసిస్టెంట్ సర్జన్ల పోస్టులు 531 భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు (%వీఎూ=దీ%) త్వరలోనే ఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయనుంది. నియామకాల అనంతరం ఆయా పీహెచ్‌సీల్లోని డిమాండ్‌కు అనుగుణంగా సర్జన్లను నియమించనున్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ల్యాబ్ టెక్నీషియన్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో 193 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి తెలంగాణ వైద్య విధాన పరిషత్ త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనుంది. అలాగే, వివిధ ఆసుపత్రుల్లో రోగులకు సేవలు అందించే స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ మేరకు 31 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి ఎంహెచ్ఎస్ఆర్బీ నోటిఫికేషన్ జారీ చేయనున్నది.

# తెలంగాణలో నాలుగు రోజులు వానలే వానలు..!

## ఈ జిల్లాలకు భారీ వర్ష సూచన

**హైదరాబాద్, నేటిధాత్రి :** తెలంగాణలో రాగల నాలుగు రోజులు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రాయలసీమ నుంచి మధ్య బంగాళాఖాతం వరకు సముద్రమట్టానికి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ఏర్పడిన ద్రోణి కొనసాగుతుందని పేర్కొంది. ఈ క్రమంలో శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. అలాగే నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది. అలాగే ఈ నెల 19 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# తెలంగాణలో భారీగా కలెక్టర్ల బదిలీలు

## పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం

**హైదరాబాద్, నేటిధాత్రి :** తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ జరిగింది. 20 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొద్దిరోజులకు తాత్కాలిక బదిలీలు జరిపింది. గత ప్రభుత్వ హయాంలో పలు స్థానాల్లో ఉన్నవారిని మార్చింది. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో బదిలీలు నిలిచిపోయాయి. ఎన్నికలు ముగియడంతో ప్రభుత్వం పాలనాపరమైన ప్రక్షాళనలో భాగంగా పెద్దఎత్తున మార్పులు చేసింది. వివిధ జిల్లాల కలెక్టర్లను బదిలే చేస్తూ కొత్తవారిని నియమిస్తూ ఆదేశాలు ఇచ్చింది.

హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను నారాయణ పేట జిల్లా కలెక్టర్‌గా, పీ ప్రావీణ్యను వరంగల్ జిల్లా కలెక్టర్ నుంచి హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా, సత్యప్రసాద్‌ను ఖమ్మం అదనపు కలెక్టర్ నుంచి జగిత్యాల కలెక్టర్‌గా బదిలీ చేశారు. కోయ శ్రీహర్షను పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా, విజయేంద్ర బోయిని మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా, కుమార్ దీపక్‌ను మంచిర్యాల కలెక్టర్‌గా, ప్రతీక్ జైన్‌ను వికారాబాద్ కలెక్టర్‌గా, నారాయణరెడ్డి వికారాబాద్ కలెక్టర్‌గా, ఆదర్శ సురభిని వనపర్తి జిల్లా కలెక్టర్‌గా, తేజస్ నందలాల్‌ను సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా, సత్య శారదాదేవిని వరంగల్ జిల్లా కలెక్టర్‌గా, దివాకర్‌ను ములుగు జిల్లా కలెక్టర్‌గా, అభిలాష అభినవ్‌ను నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
16-06-2024 ఆదివారం

## మంచిర్యాల జిల్లా నూతన కలెక్టర్‌గా కుమార్ దీపక్ ఐఏఎస్



**జైపూర్, నేటి ధాత్రి:**
మంచిర్యాల జిల్లాలో విధులు నిర్వహించిన బాదావత్ సంతోష్ ఐఏఎస్ (2016) నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కి బదిలీ అవ్వగా, కుమార్ దీపక్ నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ గా విధులు నిర్వహించి మంచిర్యాల జిల్లాకు బదిలీపై వచ్చారు.



# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు ఎప్పుడో..?

- అసంపూర్తిగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు....
- పనులు పూర్తి చేయాలంటున్న స్థానికులు

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆదివారం అంబేద్కర్ వార సంత సమీపంలో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. పనుల పూర్తి విషయంలో ఎవరూ చొరవ చూపడం లేదు. రామకృష్ణాపూర్ పట్టణంలో కూరగాయల, మాంసం, చేపల విక్రయానికి నిర్దిష్ట స్థలాలు లేక రోడ్లపై విక్రయిస్తున్నారు. దాంతో దశాబ్దాల కాలంగా విక్రయదారులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతుబజార్ నిర్మించాలని దశాబ్దకాలంగా స్థానికులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. దాంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రామకృష్ణాపూర్ లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి రూ 7.50 కోట్లు మంజూరు చేసింది. స్థానిక సంత సమీపంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు స్థలం కేటాయించారు. మార్కెట్ నిర్మాణానికి గత ప్రభుత్వంలో అప్పటి ఆర్థిక ,ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు తో కలిసి అప్పటి చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ శంకుస్థాపన చేశారు. గతేడాది పనులు ప్రారంభించి స్లాబ్‌ల వరకు నిర్మాణం చేపట్టారు. నిధులు విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్ ఐదు నెలల క్రితం పనులు నిలిపివేశారు. నిధులు విడుదలైతే కాని పనులు ప్రారంభించేలా లేరు. అసంపూర్తి పనులు పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

### ఈవిషయమై మున్సిపల్ అచ్యుత్ ఏఈ వివరణ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిధులు నిలిపివేసిందని, అందువలననే నిర్మాణ పనులు ఆగాయని ప్రభుత్వం నుండి బడ్జెట్ విడుదలై ఆదేశాలు రాగానేనిలిచిపోయిన పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని తెలిపారు.

## పలు గ్రామాలలో జెడ్పీటీసీ నిధులతో పనులు ప్రారంభం



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలంలో పలు గ్రామాల్లో జెడ్పిటిసి నిధులతో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాయి పల్లి గ్రామంలో ఎస్సీ కమిటీ హాల్ మంజూరు కు అని అలాగే గోపాల్ రావు పల్లి గ్రామంలో బోరు డ్రిల్లింగ్ పాయింట్ కు భూమి పూజ కార్యక్రమం గ్రామంలో యాదవ సంక్షేమ సంఘం వద్ద ఎస్డిఎఫ్ నిధుల నుండి కేటాయించిన బోరు మోటారు ప్రారంభోత్సవం జరిగిందని ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి స్థానిక జడ్పిటిసి మంజుల లింగారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ నాయకులు మీరాల శ్రీనివాస్ లింగాల భూపతి తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి.ప్రజా ప్రతినిధులు జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు గ్రామాలప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలి

### హుజురాబాద్ సీనియర్ న్యాయవాదులు డిమాండ్

**హుజురాబాద్, నేటిధాత్రి :**
హుజురాబాద్ కి జిల్లా కోర్టు ను మంజూరు చేయాలని హుజురాబాద్ సీనియర్ న్యాయ వాదులు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం వల్ల హుజురాబాద్ న్యాయవాదులకు భారీగా నష్టం జరిగిందని వారు మండి పడుతున్నారు. 2014 లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 జిల్లాలను 33 జిల్లాలుగా ఏర్పాటు చేసి తమకు నష్ట%శీ% కలిగించిందని వాపోతున్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని హుజురాబాద్ కోర్ట్ ను సిద్దిపేట,హన్మకొండ జిల్లాల పరిధిలోకి విభజన జరగడం వలన అందరికి జరిగిన నష్టం కన్న న్యాయవాదులకు ఊహించని నష్టం జరిగిందని చెబుతున్నారు. కరీం నగర్ జిల్లా పరిధిలోని ప్రాంతాల ను సిద్దిపేట, హన్మకొండ జిల్లాలుగా మార్చడం వలన హుజురాబాద్ ప్రాంతానికి చెందిన ఎల్కతుర్తి , భీందేవరపల్లి, కమలాపురం, లకు చెందిన మూడు మండలాలు, సిద్దిపేట పరిధిలోకి విభజించబడిన కోహెడ, హుస్నాబాద్, అక్కన్నపేట తదితర మాడలాలకు చెందిన వంగర భీమాదేవర పల్లి మండలాలు హన్మకొండ జిల్లాల పరిధిలోకి వెళ్లాయి. ఇదిలా ఉండగా హుజురాబాద్ కోర్టులో నాలుగు కోర్ట్ లు ఉన్నాయి. రెండు క్రిమినల్ కోర్టులు ఒక సివిల్ కోర్టు మరియు సబ్ కోర్ట్ లు నాలుగు ఉన్నాయి. మొత్తం దాదాపు పదిహేను కోర్ధుల పరిధి ఉండగా జిల్లాల పుణ్యమా అని మాజీ ముఖ్య మంత్రి చలవ వల్ల ప్రస్తుతం కేవలం ఆరు మండలాలు మాత్రమే ఉండడం గమనార్హం. ప్రత్యేక తెలంగాణ కోసం న్యాయవాదులు అలుపెరుగని పోరాటం చేయడం వలెనే ఈ దౌర్భాగ్యం ప్రాప్తమైందని న్యాయవాదులు గుర్తు చేస్తున్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను సరి చేస్తున్న ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి పై విషయంలో చొరవ తీసుకొని తమకు జిల్లా కోర్టు మంజూరు చేయాలని కోరుతున్నారు జూనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ కోర్ట్ పరిధి తగ్గడం వలన కేసుల సంఖ్య గణనీయంగా తగ్గిందని ఫలితంగా తాము పూర్వ వృత్తుల్లో కి పోతున్నట్లు మా ప్రతినిధి కి తెలిపారు.
కోర్టు పరిధిలో పదిహేను మండలాలు ఉన్నప్పుడు పది కోట్ల రూపాయల వ్యయంతో అన్ని హ0గులతో ఎనిమిది కోర్టులు నడిచే విధంగా భవనం నిర్మాణమై0దని అందుకోసమైనా జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలనీ ముఖ్య మంత్రి ని సీనియర్ న్యాయవా దులు మరియు బాణాల శ్యామ్ సుందర్ న్యాయ పోరాటం ఎడిటర్ కం లాయర్ డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ



**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లలోనే చిట్యాలను ఉత్తమ గ్రామ పంచాయతీ గా అవార్డు తీసుకోని మృతి చెందిన చిట్యాల గ్రామ దివంగత సర్పంచ్, మాజీ విలేకరి శ్రీ శే డాక్టర్ మాసు రాజయ్య జన్మదిన వేడుకలను చిట్యాల మండల కేంద్రంలో ఘనముగా నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ మాసు రాజయ్య చారిటబుల్ ట్రస్ట్ నిర్వహుకులు మాసు రమేష్ మాట్లాడుతూ చిట్యాల మండలంలో 25 సంవత్సరాల పాటు విలేకరిగా పనిచేసి అనంతరం చిట్యాల గ్రామ సర్పంచ్‌గా గెలుపొంది అనతి కాలంలోనే చిట్యాల గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీ తీర్చిద్దిన వారు చేసిన సేవలు ఎల్లపుడు చిట్యాల గ్రామ ప్రజల మదిలో ఎల్లపుడు ఉంటాయి అని అన్నారు. ఈ రోజు జన్మదిన ము సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు బెడ్లు పండ్లు పంపిణి చేయడం జరిగింది అన్నారులి. మాసు రాజయ్య ఆశయాలను తాను కోరుకున్న చిట్యాల గ్రామ అభివృద్ధి ని నెరవేర్చుటకు మేం ఎల్లపుడు కృషి చేస్తాం అని వారు పేర్కొన్నారు. లిగతం లో చిట్యాల మండల సమస్యల పైన ఎల్లపుడు పోరాడి మృతి చెందిన మాజీ విలేకరులు శ్రీ శే కొత్తూరి రాంరెడ్డి, మాసు రాజయ్య ల జ్ఞాపికర్థం చిట్యాల మండల కేంద్రంలో ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషం అని ఈ సందర్భంగా చిట్యాల ప్రెస్ క్లబ్ మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజన్న కుమారుడు రాకేష్, ఆసుపత్రి డ్యూటీ డాక్టర్ లు పృధ్వి సార్,వివేక్ సార్ ,స్టాఫ్ నర్సులు, రాజన్న అభిమానులు పుల్ల సతీష్ కుమార్,గురుకుంట్ల కిరణ్, రాజేందర్, కోడెల. మహేష్, గుండా దినేష్, టేకు సతీష్, మాటూరి లవన్, కట్కూరి సునీల్, గుర్రపు రాజేందర్,అక్బర్ ఆసుపత్రి సిబ్బంది రాజేందర్, జెట్టి రాజన్న, బుచ్చన్న, అల్లకొండ సారయ్య, కుమార్, శశి కుమార్ త దితరులు పాల్గొన్నారు.

## మార్క్సిజమే సకల సమస్యల పరిష్కారానికి మార్గం

- సీపీఎం రాష్ట్ర నాయకులు జే వెంకటేష్
- సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భారత కమ్యూనిస్టు పార్టీ మారుస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14.15 తేదీలలో పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నాము. మొదటి సెషన్ లో సిపిఎం పార్టీ కార్యక్రమాన్ని పార్టీ రాష్ట్ర నాయకులు జె. వెంకటేష్ బోధించారు. సమాజాన్ని అనేకమంది తత్వవేత్తలు అనేక విధాలుగా పరిశీలించారు పరిశోధించారు. కార్లు మార్చుకుండా ఈ సమాజాన్ని పరిశీలించి పరిశోధించి కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక కార్యక్రమం పెట్టుబడే దారి విధానం అనేటువంటి గ్రంధాన్ని రూపొందించారు. సమాజ మార్పుకు వర్గ పోరాటాలే శోదకశక్తి. మార్క్స్ సిద్ధాంతమే సకల సమస్యల పరిష్కారానికి మార్గమని అన్నారు. ఆదిమ సమాజం నుండి బానిస సమాజం ఏర్పడింది. బానిసలు బానిస యజమానుల మీద తిరుగుబాటు చేసి కొత్త సమాజాన్ని ఏర్పాటు చేశారు. ఆ కొత్త సమాజమే ఫీడలు సమాజము. ఫీడలు సమాజంలో రైతులు కూలోళ్ళు పోరాటం చేసి క్రీడలు రద్దు చేసి అర్ధ భూస్వామ్య పెట్టుబడుదారి సమాజము ఏర్పడింది. ఈ సమాజంలో నిరుద్యోగం పెరిగింది. కనీస కూలి రేట్లు కరువయ్యాయి. దళితులు గిరిజనుల మీద దాడులు పెరిగాయి. ఉపాధి పనులు అడుగంటాయి. ప్రజల కొనుగోలు శక్తి తగ్గింది. ప్రభుత్వ భారాలు పెరిగాయి. దానికి తగ్గట్టుగా పని పెరగలేదు డబ్బులు పెరగలేదు. ఆకలి సావులు ఆత్మహత్యలు రోజురోజు పెరుగుతున్నాయి. పెట్టుబడుదారులు భూస్వాములు బాగా పెరుగుతున్నారు. శతకోటీశ్వర్లుగా తయారవుతున్నారు. భారత పెట్టుబ డుదారులు విదేశీ సామ్రాజ్యవాదులతో మీలా కట్ అవుతున్నారు. రెండవ సెషన్‌లో పార్టీ నిర్మాణ సూత్రాలు పని పద్ధతులు అనే క్లాసు పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు బోధించారు. సిపిఎం పార్టీ సభ్యులు, ప్రజా సంఘాలు, అనుబంధ సంఘాలు ప్రజల స్థానిక సమస్యలపై సమరశీల పోరాటాలు చేయాలని అన్నారు. మేడిగడ్డ అన్నారం భూనిర్వశితుల సమస్యలు, జిల్లా కేంద్రానికి రైల్వే మార్గం, సింగరేణి,జనకో భూనిర్వశితుల సమస్యలు, జిల్లా కేంద్రంలో బీఈడీ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు కోసం, సింగరేణి జనకో ఆధారిత పరిశ్రమలు, సిమెంటు కర్మాగారం, కోల్ శుద్ధి కర్మాగారం, ఎరువుల కర్మాగారంఏర్పాటు కోసం.ఇంటి పట్టాల కోసం, పోడు భూముల పట్టాల కోసం, సాగునీరు తాగునీరు కోసం, కార్మికుల కనీస వేతనాల కోసం, రైతుల గిట్టుబాటు ధరల కోసం, ఉపాధి హామీ పనుల కోసం, తునికి ఆకు బోనస్ కోసం, దళిత గిరిజన మహిళా సమస్యల పరిష్కారానికి, విద్యార్థి యువజన సకల సమస్యల పరిష్కారానికి, వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి పెండింగ్ లో ఉన్న సమస్యల సాధన కోసం ప్రభుత్వాల మీద ఒత్తిడి బెంచి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన క్లాసులకు పార్టీ జిల్లా నాయకుడు గుర్రం దేవేందర్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వి రాజయ్య, శ్రీకాంత్, ప్రీతి లాతో పాటు పార్టీ నాయకులు ఆకు దారి రమేష్, గడప శేఖర్, మేకల మహేందర్, సిహెచ్ రవికుమార్, ఎం రాజేందర్, వంగాల విజయలక్ష్మి, కొండపాక రజిని, నూనెటి నరేష్, భారతక్క, బిక్షపతి, గోపాల్, పాదార మల్లయ్య, ఈశ్వర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశాన్ని అంటిన కూరగాయల ధరలు

### సామాన్యులకు ఆర్థిక భారం

**హుజురాబాద్, నేటిధాత్రి :**
కూరగాయల ధరలు సామాన్యకు లకు చుక్కలు చూపిస్తున్నాయి ఎండాకాలంలో కాస్త అటు ఇటుగా అనిపించినా వర్షాకాలం మొదలైందో లేదో రేట్లు రెండింతలు పెరిగాయి ప్రస్తుతం హుజరాబాద్ మార్కెట్లో జమ్మికుంట మార్కెట్లో టమాట మొదటి రకం 70 నుండి 90 వరకు పలుకుతుంది మిర్చి ఇతర కూరగాయలు కూడా భారీగా పెరిగాయి కొత్త పంట మార్కెట్లకు వచ్చేవరకు ఇదే పరిస్థితి కొనసాగుతుందని వ్యాపారులు అంటున్నారు.

## బాలిక పైన అత్యాచారం హత్య చేసిన నిందితుని బహిరంగంగా శిక్షించాలి

- బాలిక కుటుంబానికి 50లక్షల ఎక్స్ గ్రేషియో చెల్లించాలి.
- ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్.



**మహా ముత్తారం, నేటిధాత్రి :**
మహా ముత్తారం మండలంలో విలేకరుల సమావేశంలో ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లులలో తక్కువ వేతనాలకు ఇతర రాష్ట్రాల్లో ఉండే కార్మికులను తీసుకొచ్చి ఇలాంటి నిబంధనలు పాటించకుండా పరిచయం చేసుకుంటున్నా యాజమాన్యాలు అక్కడ ఏం జరిగినా పట్టించుకోని అధికారులు ప్రతి సంవత్సరం ఏదో ఒక ఘటన జరుగుతూనే ఉంది అయినా కఠినమైన చర్యలు తీసుకోవడం లేదు. గత సంవత్సరం ఇటిక బట్టీలలో బాలిక పైన ఇదే రకమైన దుశ్చర్య జరిగింది అయినా అధికారులు పోలీసు యంత్రాంగం కఠినమైన చర్యలు తీసుకోకపోవడంతో నేరస్థులకు భయం లేకుండా పోతుంది ఇతర రాష్ట్రం నుండి కార్మికులను తీసుకువచ్చినప్పుడు వారికి సంబంధించిన వివరాలు సంబంధించిన అధికారుల వద్ద పోలీస్ సిబ్బంది వద్ద లేకపోవడం కూడా ఇలాంటి ఘటనలు ఎన్నో జరుగుతున్నాయి యాజమాన్యాల పైన నిందితులపైన వెంటనే కేసు పెట్టి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి బాలికను అత్యాచారం చేసి , హత్య చేసిన నిందితుణ్ణి ఫోక్సో చట్టం ప్రకారం శిక్షించి వారి కుటుంబానికి 50లక్షల ఎక్ష్ గ్రేషియో చెల్లించి ఆదుకోవాలని రైస్ మిల్లు యాజమాన్యాల పైన కూడా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలకేంద్రనికి చెందిన సున్నపు పెద్ద రాములు(66) అనారోగ్యంతో మరణించారు. వారి మృతికి సంతాపం తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం మృత్తిని కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని అభిమన్యు యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కప్పేరి బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ హన్మగళ్ల నర్సింహులు, మాజీ ఉప సర్పంచ్ అల్లే శ్రీనివాస్, యువసేన ఉపాధ్యక్షులు సున్నపు శ్రీనివాస్, వట్టెం సత్తయ్య, జంగయ్య, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ అవార్డును అందుకున్న మల్లయకు ఘనంగా సన్మానం



**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కెటిపిపి అర్టీజన్ కార్మికుడికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లలో ప్రతిభావంతులైన వారిని ముందుకు తీసుకు పోవడం కోసం బహుజన సాహితి అకాడమీ వారు ప్రతి సంవత్సరం ప్రతిభావంతులను గుర్తించి అవార్డులను అందిస్తుంది అందులో బాగంగా కెటిపిపి లో అర్టీజన్ కార్మికుడిగా పనిచేస్తున్న చిలువేరు మల్లయ్య సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ సంవ త్సరం పూణేలో జరిగిన కార్యక్రమం లో అక్కడి ప్రభుత్వం చేత మల్లయ్య కు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందించారు అవార్డు తీసుకుని కెటిపిపికి తిరిగి వచ్చిన మల్లయ్య ను తోటి ఉద్యోగులు అర్టీజన్ కార్మికులు అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ ఉద్యోగులు జె చందన్ సింగ్ మోతె తిరుపతి రవిందర్ నాయక్ కందికొప్పుల అనిల్ కుమార్ మేకల శ్రీనివాస్ మోరె కుమార్ బొమ్మకంటి రాజేందర్ ఇనుగాల కుమార్ కొడెపాక రత్నాకర్ మోరె రవి సంపత్ కోల శ్యాం పాల్గొన్నారు.

## గుండేడ్ గ్రామంలో రెండు కిలోల గంజాయి పట్టివేత

### మహిళను అదుపులోకి తీసుకున్న పోలీసులు..



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలలోని గుండేడ్ గ్రామంలో విశ్వసనీయ సమాచారం మేరకు ఏ ఈ ఎస్ నరసింహారెడ్డి సూచనలతో జడ్చర్ల ఎక్సైజ్ సిఐ విప్లవ రెడ్డి ఆధ్వర్యంలో గుండెడ్ గ్రామంలో సభవత్ లక్ష్మీ అనే మహిళ ఇంట్లో రెండు కిలోల 100 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సుమారు దీని విలువ లక్ష రూపాయలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మహిళను అదుపులో కి తీసుకొని విచారణ చేస్తున్నట్లు ఏ ఈ ఎస్ నరసింహారెడ్డి తెలిపారు.

## ట్రాక్టర్ రోటవేటర్ కిందపడి డ్రైవర్ మృతి



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని సుద్దాల వాగు శ్మశానవాటిక సమీపంలో శుక్రవారం రాత్రి భూమిని చదును చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ రోటవేటర్ కిందపడి బైరినేని మాంతయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. నెన్నెల మండలం చిత్తాపూర్ గ్రామానికి చెందిన మాంతయ్య అత్తగారి ఊరైన కిష్టంపేటలో నివసిస్తూ ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కు అమర్చిన రోటవేటర్ కింద పడి మృతి చెందినట్లు ఎస్సై వెంకటేశ్వర్రావు తెలిపారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
16-06-2024 ఆదివారం

# వరంగల్ జిల్లా నూతన కలెక్టర్‌గా సత్య శారదా దేవి



**నేటిధాత్రి, వరంగల్ :**
తెలంగాణ రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో వరంగల్ జిల్లాకు ఐఏఎస్ అధికారిని సత్య శారదా దేవిని నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొంది. 2015 బ్యాచ్ కి చెందిన సత్య శారదాదేవి త్వరలో వరంగల్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన ప్రావీణ్య హనుమకొండ జిల్లాకు బదిలీ అయ్యారు.

# డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడిగా మడికొండ వరుణ్



**పరకాల, నేటిధాత్రి :**
శనివారం రోజున డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్ పరకాల డివిజన్ నూతన కమిటీని నియమించడం జరిగింది.డివిజన్ అధ్యక్షులుగా మడికొండ వరుణ్,ఉపాధ్యక్షులుగా చిలువేరు మహేష్,సహాయ కార్యదర్శి నిశాంత్ లను ఎన్నుకోవడం జరిగింది.అనంతరం సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పించాలని ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో ఫీజుల నియంత్రించాలనిపై ఎన్నో పోరాటాలు చేయడానికి నూతన కమిటీ ఎన్నుకోవడం జరుగుతున్నదని ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రతి మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మేనిఫెస్టో ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వ అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు.ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి



**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని, పాఠ్య పుస్తకాలను, యూనిఫాంలను వెంటనే అందించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఉపాధ్యాయుల కొరత ఈ సంవత్సరం లేకుండా చూడాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని ప్రతి పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ విద్యాశాఖ కార్యాలయంలో అధికారి భరత్ కు వినతిపత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టాలిన్ సిద్దు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తుకు నాంది

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి. ఎంపీపీ, జడ్పీటీసీలు.



**మహాదేవపూర్- నేటిధాత్రి :**
ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలుకుతుందని మండల పరిషత్ అధ్యక్షురాలు, రాణి బాయి, జిల్లా పరిషత్ సభ్యురాలు, గుడాల అరుణ అన్నారు. మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరై, విద్యార్థినిలకు మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, నాణ్యమైన ఉపాధ్యాయులచే విద్య, ఉచిత పుస్తకాలు, విద్యార్థుల విద్యపై ప్రత్యేక శ్రద్ధ, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. మండలానికి సంబంధించిన తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పి వారి ఉజ్వల భవిష్యత్తు అందించే లా చేయాలని, అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యపై ప్రత్యేక శ్రద్ధ తో పాటు విలువతో కూడిన విద్యను అందించాలని కోరారు. పాఠశాలలోని విద్యార్థులకు ఉచిత పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ వామన్ రావు, తోపాటు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణలో భారీగా కలెక్టర్ల బదిలీలు

## 20మంది ఐఏఎస్ అధికారుల బదిలీ

**నేటిధాత్రి, వరంగల్ :**
వరంగల్ కలెక్టర్ గా సత్య శారద దేవి,వరంగల్ నుండి హనుమకొండ కలెక్టర్ గా బదిలీ అయిన పి. ప్రావీణ్య, ఖమ్మం కలెక్టర్ గా మొజామిల్ ఖాన్, నాగర్ కర్నూలు కలెక్టర్ గా సంతోష్, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా, కరీంనగర్ కలెక్టర్ గా అనురాగ్ జయంతి, కామారెడ్డి కలెక్టర్ గా ఆశిష్ సాంగ్వాన్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా జితేష్ వి పాటిల్, జయశంకర్ భూపాల్పల్లి కలెక్టర్ గా రాహుల్ శర్మ, నారాయణపేట కలెక్టర్ గా సిక్తా పట్నాయక్, పెద్దపల్లి కలెక్టర్ గా కోయ శ్రీహర్ష, జగిత్యాల కలెక్టర్ గా సత్య ప్రసాద్, మహబూబ్ నగర్ కలెక్టర్ గా విజయేంద్ర బోయి, మంచిర్యాల కలెక్టర్ గా కుమార్ దీపక్, వికారాబాద్ కలెక్టర్ గా ప్రతిక్ జైన్, నల్గొండ కలెక్టర్ గా నారాయణ రెడ్డి, వనపర్తి కలెక్టర్ గా ఆదర్శ్ సురభి, సూర్యాపేట కలెక్టర్ గా తేజస్ నందలాల్ పవార్, ములుగు కలెక్టర్ గా టీఎస్ దివాకరా, నిర్మల్ కలెక్టర్ గా అభిలాష అభినవ్ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## కల్యాణలక్ష్మి,షాదీముభారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, నేటిధాత్రి :**
పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పరకాల టౌన్, పరకాల మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను 33 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతుందని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.
ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**కొత్తగూడ/గంగారాం, నేటిధాత్రి :**
మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ మండలాలైనా కొత్తగూడ, గంగారం మండలాలలోని పిహెచ్సి ఎంపీపీ ఎస్ స్పోర్ట్స్ స్కూల్ తాహసిల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మండలాలలోని వివిధ రికార్డులను సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమయపాలన పాటించి విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు అంకిత భావంతో పనిచేస్తూ మెరుగైన వైద్యం, మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, రికార్డులు పరిశీ లించారు. కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు మెరుగైన సేవలందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇతరత్రా భూసమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ తనిఖీ లో వైద్యాధికారులు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ నీ కలిసిన బిజెపి మండల అధ్యక్షుడు.



**నేటిధాత్రి, కమలాపూర్ (హన్మకొండ) :**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ నీ కమలాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా రెండవ సారి గెలిచి మోడీ మంత్రి వర్గంలో హోంశాఖ సహాయ మంత్రి గా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని వివిధ మండలాలకు చెందిన బిజెపి అధ్యక్షులు, ముఖ్య నాయకులు మంత్రిని శనివారం ఢిల్లీ లోని కేంద్ర హోం శాఖ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు అశోక్ రెడ్డి తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి కందుల సత్యనారాయణ ఫౌండేషన్ చేయూత



**నేటిధాత్రి, వరంగల్ :**
గ్రేటర్ వరంగల్ 11వ డివిజన్ లోని పోతనవాడకు చెందిన మొహమద్ సంజర్ పాషా ఆటో నడుపుతూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గత కొంతకాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని స్థానిక ప్రతినిధి మెడకట్ల సుకుమార్, కందుల సత్యనారాయణ ఫౌండేషన్ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. ఫౌండేషన్ సభ్యులు వారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి ఆర్థిక పరిస్థితిని గమనించి ఫౌండేషన్ వంతు సాయంగా నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను అందచేయడం జరిగింది. గతంలో కుడా కందుల సత్యనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు మరియు ఎంతో మందికి చేయూతను ఇచ్చిన విషయం తెలిసిందే. ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం నిజమైన లబ్దిదారులను, అర్హులైన నిరుపేదలను ఆదుకోవాలని అనే సంకల్పంతో కీర్తిశేషులు కందుల సత్యనారాయణ కుటుంబ సభ్యులతో ఏర్పాటు చేసిన ఫౌండేషన్. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ నాగపూరి పద్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుల్లం సదానందం పటేల్, సిటీ మైనారిటీ జెనరల్ సెక్రటరీ సయ్యద్ అజ్గర్ అలీ, కందుల ఫౌండేషన్ సభ్యులు కార్తీక్ సింగ్, అల్తాఫ్, సీనియర్ నాయకులు ముప్పు సతీష్, గడ్డం రమేష్ , కొప్పుల సునీల్, తోట సుమంత్,సిలువేరు సంజయ్ తదితరులు పాలుగోన్నారు.

# చిన్నపొర్ల గ్రామంలో భారీగా పోలీసుల మోహరింపు



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఊట్కూర్ మండలం చిన్నపొర్ల గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. భూతగాదాలతో శుక్రవారం సంజప్ప హత్యకు గురైన విషయం విదితమే. కాగా నేడు సంజప్ప అంత్యక్రియలు జరగనున్నాయి. దీంతో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు. ఈఘటనలో నలుగురిని పోలీసులు అరెస్ట్ చేయగా.. మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని పోలీసులను ఆదేశించారు.

# నారాయణపేట జిల్లాలో రైతు దారుణ హత్య

- ప్రాణహాని ఉందన్నా పట్టించుకోని పోలీసులు..
- అందరూ చూస్తుండగా కొట్టిచంపిన ప్రత్యర్థులు..
- పాలమూరులో ఆత్మహత్య చేసుకున్న బీజేపీ నేత..



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో శాంతిభద్రతలు అదుపుతప్పాయి. భూ వివాదం కారణంగా నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలో పట్టపగలు ఓ వ్యక్తిని ఐదారుగురు కలిసి కర్రలతో కొట్టి చంపడం కలకలం సృష్టించింది. తనకు ప్రాణహాని ఉందని పది రోజుల ముందే చెప్పినా పోలీసులు పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తున్నది. ఈ దారుణాన్ని వీడియో తీసిన కొందరు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా.. చూసిన నెటిజన్లంతా 'తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఉన్నదా? లేదా?' అంటూ ప్రశ్నలవర్షం కురిపిస్తున్నారు. పౌరసమాజం ప్రశ్నించడంతో స్పందించిన పోలీసు ఉన్నతాధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఊట్కూర్ ఎస్సై శ్రీనివాసులును సస్పెండ్ చేశారు.

## ప్రాణం తీసిన భూతగాదా..భూతగాదాకు ఒకరు బలయ్యారు..


ఈ ఘటన నారాయణపేట జిల్లాలో చోటుచేసుకున్నది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ఊట్కూర్ మండలం చిన్నపొర్ల గ్రామంలోని దళిత కాలనీకి చెందిన గువ్వలి లక్ష్మప్పకు ఇద్దరు భార్యలు. మొదటి భార్యకు ఎర్రగండ్ల సంజప్ప, రెండో భార్యకు పెద్ద సవారప్ప, చిన్న సవారప్ప సంతానం. అతడి పేరిట ఉన్న 9 ఎకరాలను ముగ్గురు కొడుకులకు సమానంగా బదలాయించాడు. తర్వాత కొన్నేండ్లకు లక్ష్మప్ప మృతి చెందగా.. అతడి కుమారులు భూపంపకాలను వ్యతిరేకిస్తూ కోర్టును ఆశ్రయించారు. కొన్నేండ్లుగా వీరి మధ్య వివాదం సాగుతున్నది. కాగా గురువారం పెద్ద సవారప్ప, అతడి కుమారుడు సంజీవ్(28), సోదరుడు చిన్న సవారప్ప, మరదలు కవిత వారి పేరుపై ఉన్న పొలంలో విత్తనాలు విత్తేందుకు వెళ్లారు.
వీరిపై దాయాదులు ఆశప్ప, గుట్టప్ప, చిన్న వెంకటప్ప, ఆటో సంజీవ్, శ్రీను, కిష్టప్ప, నట్టలప్పతోపాటు మరికొందరు రాళ్లు, కర్రలతో దాడికి తెగబడ్డారు. తీవ్రంగా గాయపడిన సంజీవ్‌ను నారాయణపేట జిల్లా దవాఖానకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో మహబూబ్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య అనిత, పిల్లలు సాత్విక్, వంశీ ఉన్నారు. కాగా గ్రామంలో ఉద్రిక్తత నెలకొనగా.. మక్తల్ సీఐ చంద్రశేఖర్ పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. దాడికి కారణమైన ఏడుగురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. దాయాదుల మధ్య ఘర్షణ జరుగుతున్న విషయాన్ని బాధిత కుటుంబం, స్థానికులు డయల్ 100కు సమాచారం అందించినా ఎస్సై ఆలస్యంగా స్పందించారని తెలిసింది. బీజేపీలో క్రియాశీలక కార్యకర్తగా ఉన్న సంజీవ్.. తమకు దాయాదుల నుంచి ముప్పు పొంచి ఉన్నదని పది రోజుల కిందటే పోలీసులను ఆశ్రయించాడు. అయితే దాడి చేసింది కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కావడంతో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

## న్యాయవాదిని బెదిరించిన ఎస్సై..

జోగులాంబ గద్వాల జిల్లా అయిజలో సివిల్ పంచాయితీలో తలదూర్చినందుకు పోలీసులను న్యాయవాది సురేశ్‌గౌడ్ ప్రశ్నించారు. దీంతో స్థానిక ఎస్సై విజయ్ భాస్కర్ ఏకంగా అడ్వకేట్ అని కూడా చూడకుండా బెదిరించి, దుర్భాషలాడారు. దీన్ని నిరసిస్తూ గద్వాల జిల్లా కోర్టు ఆవరణలో శుక్రవారం న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ మేరకు జడ్జీలకు, డీఎస్పీ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఉమ్మడి జిల్లాలో పోలీస్ వ్యవస్థ ఎంత ప్రతిష్టంగా పనిచేస్తుందో ప్రతి యువకుడికి, ప్రజలకు అర్థమవుతుంది పోలీసు వ్యవస్థ పై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారు. కొన్ని పోలీస్ స్టేషన్లో ఎస్ఐలు లంచాలకు అలవాటు పడి ఇలాంటి భూతగాదాలు జరిగిన వారు చొరబడి తన సొంత భూతగాధల వ్యవహరిస్తున్నారు. ఇలాంటి వారిపై పై అధికారులు దృష్టి సారించి వారికి తగిన శిక్ష విధించాలని జిల్లాలోని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా మల్లు బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన పొదెం




**భద్రాచలం, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు భద్రాచలం మండల కాంగ్రెస్ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం భద్రాచలం పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి బట్టి చేసిన సేవలను గుర్తు చేశారు.
ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరాల రవికుమార్ , సీనియర్ నాయకులు రౌతు నరసింహ రావు, బంధం శ్రీనివాస్ గౌడ్ , తమ్మల్ల వెంకటేశ్వరరావు ( టీవీ ), సుంకర శేషు , గానుగ రమణ, సేవాదళ్ ఏ బ్లాక్ అధ్యక్షులు అశోక్ కుమార్, సేవల మండల అధ్యక్షులు శీలం రామ్మోహన్ రెడ్డి కాపుల శ్రీను (ఏసు ), కురుస చిట్టి బాబు , యూత్ కాంగ్రెస్ నాయకులు చింతిరాల సుధీర్ కుమార్ హాలీం వాసిరెడ్డి సాంబశివరావు, కోలపూడి వరుణ్ , నాయుడు ఆర్టీసీ ఐఎన్టీయూసీ నాయకులు సింగు, శ్యామల శ్రీనివాస్ , మణి, నితిన్ అవినాష్ , స్వరూప్ , సోషల్ మీడియా ఇన్చార్జి సిద్ది గణేష్ మణి మహిళా నాయకులు సరిత హసీనా వసీమా జయ తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా ఎస్పీ యోగేష్‌ని కలిసిన ఉమ్మడి ప్రజా సంఘాల నాయకులు



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
ఉమ్మడి మహబూబ్ నగర్ నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో సంజీవ్ అనే వ్యక్తిని కొట్టి చంపిన విషయం అందరికి తెలిసిందే ఈరోజు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజాసంఘాల నాయకులు సంఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించి బాధితులని పరామర్శించరు. అనంతరం స్థానిక జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌ని కలిసి,మెమో రండం ఇయ్యడం జరిగింది. బాధిత కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా మరియు అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు అదేవిధంగా దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ముక్తకంఠంతో ప్రజాసంఘాల డిమాండ్.. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజాసంఘాల నాయకులు అందరు కూడా పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో కామారం వెంకటేష్ యాంకి రమేష్ రామన్న మాదిగ అమిలికుంట్ల శ్రీనివాస్ గండీడ్ చెన్నప్ప మద్దూర్ మ్యాథరి కృష్ణ, హనుమాన్ పల్లి చిన్నికృష్ణ,బోరు కృష్ణయ్య పల్లెర్ల దుబాయ్ కృష్ణ,రంగారెడ్డి పల్లి వివేక్ నందిపాడు కనుకప్ప గుర్రంపల్లి లింగని నర్సింలు ఉట్కూర్ భరత్ కుమార్ మక్తల్ శివరాజ్ మక్తల్ దశరత్ గుండుమాల్ బాబన్న గుండుమాల్ బర్రె కృష్ణ పల్లెర్ల సాయికుమార్ నందిపాడు కృష్ణయ్య మూసాపేట్ కొండన్న గుండుమల్ దస్తయ్య కడంపల్లి సతీష్ కడంపల్లి దాసు మల్లపూర్ వెంకటయ్య మల్లపూర్ శీను ఉజ్జెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేవీపీని మర్యాదపూర్వకంగా కలిసిన పొదెం



**భద్రాచలం, నేటిధాత్రి :**
సీనియర్ కాంగ్రెస్ నాయకులు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ముఖ్య సలహాదారులు కెవిపి రామచంద్ర రావు భద్రాచలం వచ్చిన సందర్భంగా శనివారం ఉదయం ఏఐసీసీ మెంబర్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య మర్యాదపూర్వకంగా వారిని కలిసి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించి గత వైభవాలు గురించి కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరాలా రవికుమార్, కాంగ్రెస్ పార్టీ భద్రాచలం మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రౌతు నరసింహారావు, చింతిరాల సుధీర్ కుమార్, వరుణ్ వాసిరెడ్డి సాంబశివరావు, సుంకర శేషు చర్ల కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళి తడికల లాలయ్య తదితరులు పాల్గొన్నారు.




# సెమీస్‌లో నాగల్

పెరుగియ: భారత యువ టెన్నిస్ సంచలనం సుమిత్ నాగల్ వరుస విజయాలతో పెరుగియ చాలెంజర్ టోర్నీలో సెమీఫైనల్ చేరాడు. ఇటలీ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో భాగంగా శుక్రవారం జరిగిన క్వార్టర్స్ పోరులో నాగల్ 6-4, 7-5తో అన్‌సీడెడ్ పోలండ్ ఆటగాడు మక్స్ కస్నికోవ్‌స్కిని వరుస సెట్లలో ఓడించాడు.



# ఒక్క రూపాయి తీసుకోకుండానే



ఢిల్లీ: గతేడాది భారత్ వేదికగా ముగిసిన వన్డే వరల్డ్ కప్‌లో అఫ్గానిస్థాన్ క్రికెట్ జట్టుకు మెంటార్‌గా వ్యవహరించిన భారత మాజీ క్రికెటర్ అజయ్ జడేజా ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా సేవలందించాడట. ఈ విషయాన్ని స్వయంగా అఫ్గాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ) నసీబ్ ఖాన్ శుక్రవారం వెల్లడించాడు. జడేజా అందిస్తున్న సేవలకు డబ్బులు తీసుకోవాలని అతడిని పలుమార్లు కోరినా జడేజా మాత్రం.. 'మీరు బాగా ఆడితే చాలు. అదే మీరు నాకిచ్చే రివార్డు' అని చెప్పి తిరస్కరించాడట.

# సెయిలింగ్ రెగెట్టా విజేత నార్తర్న్ కమాండ్



హైదరాబాద్, ఆట ప్రతినిధి: హుసేన్‌సాగర్ వేదికగా జరిగిన ఈఎమ్ఈ సెయిలింగ్ రెగెట్టా చాంపియన్‌షిప్‌లో నార్తర్న్ కమాండ్ జట్టు విజేతగా నిలిచింది. శుక్రవారంతో ముగిసిన టోర్నీలో నార్తర్న్ కమాండ్ 7 పాయింట్లతో అగ్రస్థానంలో నిలువగా, సౌత్ వెస్టన్ కమాండ్(8), సదరన్ కమాండ్(11) వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. ఐఎల్‌సీఏ7 విభాగంలో గోవింద్ బైరాగి స్వర్ణ పతకంతో మెరువగా, విష్ణు, యమన్‌దీప్ రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. ఐఎల్‌సీఏ 6 కేటగిరీలో కిరణ్‌కు పసిడి దక్కగా, ధర్మేందర్‌కు రజతం, గౌతమ్‌కు కాంస్యం లభించాయి. విజేతలకు మేజర్ జనరల్, డిప్యూటీ కమాండెంట్ అజయ్ శర్మ ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'టోర్నీలో పాల్గొన్న సెయిలర్లందరికీ శుభాకాంక్షలు. దేశంలోని వివిధ ఆర్మీ యూనిట్ల నుంచి ఈ రెగెట్టా టోర్నీలో అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఇది కేవలం అనుభవం కల్గిన సెయిలర్లకే కాదు.. కొత్త వాళ్లు తమ నైపుణ్యాన్ని పెంచుకునేందుకు బాగా ఉపయోగపడుతుంది. రానున్న హైదరాబాద్ సెయిలింగ్ వీక్‌లో రాణించడం ద్వారా ఆర్మీ, భారత జట్టులో చోటు దక్కించుకునేందుకు మంచి అవకాశముంది' అని అన్నారు.

# రికర్వ్ జట్టుకు నిరాశ



అంటాల్య: పారిస్ ఒలింపిక్స్‌లో కోటా దక్కించుకునేందుకు ఆఖరి అవకాశమైన ఫైనల్ ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో భారత మహిళల రికర్వ్ జట్టు నిరాశపరిచింది. టర్కీలోని అంటాల్య వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో దీపికా కుమారి, భజన్ కౌర్, అంకితా భకత్‌తో కూడిన భారత జట్టు ప్రి క్వార్టర్స్‌లో 3-5తో ఉక్రెయిన్ చేతిలో ఓటమిపాలైంది. ఉక్రెయిన్‌తో ఓడినా భారత్‌కు ఒలింపిక్స్‌లో బెర్తు సాధించేందుకు మరో అవకాశముంది. ప్రస్తుతం ర్యాంకింగ్స్‌లో 8వ స్థానంలో ఉన్న భారత్.. ర్యాంకుల ఆధారంగా విశ్వక్రీడల్లో బరిలోకి దిగే చాన్స్ ఉంది.

# వరల్డ్‌కప్ నుంచి పాకిస్థాన్ ఔట్..



న్యూఢిల్లీ: టీ20 వరల్డ్‌కప్ నుంచి పాకిస్థాన్ నిష్క్రమించింది. సూపర్8 స్టేజ్‌కు ఆ జట్టు అర్హత సాధించలేదు. అమెరికా, ఐర్లాండ్ మధ్య మ్యాచ్ రద్దు కావడంతో.. పాకిస్థాన్ వెనుకబడిపోయింది. గ్రూప్ ఏ నుంచి ఇండియా, అమెరికా సూపర్8కి ప్రవేశించాయి. అయితే పాక్‌కు ఇంకో మ్యాచ్ ఆడేందుకు అవకాశం ఉన్నా.. ఆ జట్టుకు రెండు పాయింట్లే ఉండడంతో సూపర్8 ఛాన్సు మిస్సైంది. పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన తన ఎక్స్ అకౌంట్‌లో చేసిన పోస్టు ప్రస్తుతం వైరల్ అవుతోంది. కేవలం ఒకే ఒక లైన్‌లో అక్తర్ ఓ కామెంట్ పోస్టు చేశారు. వరల్డ్‌కప్‌లో పాకిస్థాన్ జర్నీ ముగిసిందని అక్తర్ కామెంట్ చేశారు. ఒకవేళ అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో ఐర్లాండ్ గెలిస్తే, అప్పుడు పాక్ తన తదుపరి మ్యాచ్‌పై ఆధారపడి ఉండేది. కానీ డ్రా కావడంతో చెరో పాయింట్ దక్కింది. దీంతో పాక్ ఆశలకు గండి పడింది.





# విండీస్ గడ్డపై సూపర్ 8

ఐసీసీ ట్రోఫీ కోసం 11 ఏండ్లుగా నిరీక్షిస్తున్న టీమిండియా పొట్టి ప్రపంచకప్‌లో అదరగొడుతోంది. అమెరికా గడ్డపై హ్యాట్రిక్ విజయాలతో సూపర్ 8కు చేరిన రోహిత్ శర్మ బృందం టైటిల్ వేటలో మరో అడుగు వేసింది. శనివారం(జూన్ 15)న జరిగే నామమాత్రపు పోరులో భారత జట్టు పసికూన కెనడా తో తలపడనుంది. ప్రస్తుతం 6 పాయింట్లతో గ్రూప్ 'ఏలో టాప్‌లో ఉన్న భారత్.. సూపర్ 8 ఫైట్‌కు ముందు భారీ విజయం సాధించాలనే పట్టుదలతో ఉంది. మెగా టోర్నీలో రెండో రౌండ్‌కు చేరిన టీమిండియా సెమీస్ బెర్తు కోసం మూడు జట్లను ఢీ కొట్టనుంది. వీటిలో కనీసం రెండు మ్యాచుల్లో గెలిస్తే చాలు.. సెమీస్ బెర్తు దక్కినట్టే.

## సర్వశక్తులు ఒడ్డాల్సిందే

వెస్టిండీస్ వేదికగా జరుగబోయే సూపర్ 8 ఫైట్‌లో భారత్ తొలి ప్రత్యర్థి ఎవరంటే.. అఫ్గనిస్థాన్ టీ20 వరల్డ్ కప్‌లో తొలిసారి సూపర్ 8లో అడుగుపెట్టిన కాబూలీ టీమ్‌ను జూన్ 20న బార్బడోస్‌లో టీమిండియా ఢీ కొట్టనంది. ఆ తర్వాతి మ్యాచ్ జూన్ 24న. నిరుడు రెండు ఐసీసీ ఫైనల్స్‌లో షాకిచ్చిన ఆస్ట్రేలియా తో రోహిత్ సేన అమీతుమీ తేల్చుకోనుంది. ఈ టోర్నీలో ఒక్క మ్యాచ్ ఓడని ఆసీస్‌కు చెక్ పెట్టాలంటే భారత్ సర్వశక్తులు ఒడ్డాల్సిందే. ఈ మ్యాచ్‌లో రోహిత్ బృందం జయభేరి మోగిస్తే ఈసారి సెమీస్ బెర్తు ఖాయమే.




# ముగిసిన భారత్ పోరాటం

సిడ్నీ: ఆస్ట్రేలియా ఓపెన్ బ్యాడ్మింటన్ సూపర్-500 టోర్నీలో భారత షట్లర్ల టైటిల్ వేట క్వార్టర్స్ పోరుతోనే ఆగిపోయింది. శుక్రవారం జరిగిన పురుషుల, మహిళల, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో మన షట్లర్లు ఓడటంతో భారత్‌కు నిరాశ తప్పలేదు. పురుషుల సింగిల్స్‌లో అగ్రశ్రేణి ఆటగాడు హెచ్ఎస్ ప్రణయ్.. 21-19, 21-13తో నరొక (జపాన్) చేతిలో ఓటమి పాలయ్యాడు. సమీర్ వర్మను 12-21, 13-21తో లిన్ చున్ యీ (చైనీస్ తైఫే) బోల్తా కొట్టించాడు. మహిళల సింగిల్స్‌లో ఆకర్షి కశ్యప్ 17-21, 12-21 తో పై యు-పొ (చైనీస్ తైపీ)కు తలవంచగా మిక్స్‌డ్ డబుల్స్‌లో సుమిత్-సిక్కిరెడ్డి జోడీ 12-21, 12-21తో జెన్ బంగ్ %-% వీ యా జిన్ (చైనా) చేతిలో ఓడింది.






# శ్వాసతో క్యాన్సర్‌ను గుర్తించగల తూనీగలు



**న్యూయార్క్, నేటిధాత్రి:** మన శ్వాసను బట్టి మనకు ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్నదా? లేదా? అని గుర్తించే శక్తి తూనీగలకు ఉన్నదని శాస్త్రవేత్తలు తాజాగా తేల్చారు. శునకాల మాదిరే కీటకాలు కూడా వాసనలు సరిగ్గా గుర్తిం చగలవని అమెరికాలోని మిషిగన్ స్టేట్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తెలిపారు. ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్న వ్యక్తి శ్వాస ద్వారా బయోమార్కర్లను తూనీగలు గుర్తించాయని వెల్లడించారు. ల్యాబ్‌లో నిర్వహించిన పరీక్షల్లో ఈ ఆశ్చర్యకర విషయం వెలుగులోకి వచ్చిందని వివరించారు. దాదాపు 20 తూనీగలపై చేసిన పరీక్షల్లో కచ్చితమైన ఫలితాలు సాధించామని పేర్కొన్నారు.

# అర్ధరాత్రి.. మత్తు బ్యాచ్ హల్‌చల్



♦ఓ వ్యక్తిపై విచక్షణా రహితంగా దాడి
♦సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో.. ఏడుగురి అరెస్టు

**సిటీబ్యూరో, నేటిధాత్రి:**
నగరంలో గంజాయి, మద్యం మత్తులో యువకులు చెలరేగిపోతున్నారు. ఇష్టానుసారంగా దాడులకు తెగబడుతున్నారు.. సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం అర్ధరాత్రి జరిగిన మూకదాడి దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. మత్తులో ఆ యువకులు అర్ధరాత్రి వీరంగం చేస్తుంటే.. ఇదేంటని అడిగిన పాపానికి ఓ వ్యక్తిని దారుణంగా కొట్టారు. సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నేతాజీనగర్‌లో గురువారం అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకున్నది. చైతన్యపురి మెట్రో స్టేషన్‌కు సమీపంలోని నేతాజీనగర్‌లోని రోడ్డుకు ఒక వైపు ఖాళీ స్థలంలో అర్ధరాత్రి 2 గంటల సమయంలో శంకు యాదవ్, వంశీ, షాహిద్, హరీశ్, సోను, సుమన్ మరికొందరు ఖాళీ స్థలంలో కూర్చొని.. న్యూసెన్స్ చేస్తున్నారు. స్నేహితుడి పుట్టిన రోజు వేడుకలను గట్టిగా అరుస్తూ..న్యూసెన్స్ చేస్తుండటంతో ఎదురుగా ఉండే ఓ వ్యక్తి వచ్చి న్యూసెన్స్ చేయవద్దని, అలా చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తానంటూ హెచ్చరించాడు. వాళ్ల ఫొటోలు తీసుకొని వెళ్లిపోయాడు. కొద్ది సేపటి తరువాత ఆ యువకులు ఎదురింటిపై రాళ్లు విసురుతూ హంగామా చేస్తూ భయభ్రాంతులకు గురిచేశారు. ఆ ఇంట్లో కిరాయికి ఉన్న వాళ్లు ఎవరూ బయటకు రాలేదు. భయంతో లోపలే ఉండిపోయారు. అయితే ఇంటి యజమాని జనార్దన్‌నాయుడుకు ఫోన్ చేసి ఇంటిపై కొందరు రాళ్లు విసిరి అద్దాలు పగులగొడుతున్నారంటూ సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే జనార్ధన్‌నాయుడు ఘటనాస్థలికి చేరుకొని తన ఇంటిపై జరిగిన దాడి, ధ్వంసమైన అద్దాలను పరిశీలిస్తున్నాడు. ఈ క్రమంలో జనార్దన్ వద్దకు వచ్చిన యువకులు.. ఇష్టానుసారంగా ఆయనపై కర్రలతో దాడికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని బాధితుడిని 108లో చికిత్స కోసం వైద్యశాలకు తరలించారు. ఆ యువకులు మద్యం మత్తులో ఉన్నారని, గంజాయి తీసుకోలేదని సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి చెబుతున్నారు. కేసు నమోదు చేసి ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరువరిచామని, నిందితులకు కోర్టు రిమాండ్ విధించిందని వెల్లడించాడు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. 8 మంది నక్సల్స్ హతం

**నారాయణపుర్, నేటిధాత్రి:**
ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపుర్‌లో ఇవాళ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ఎదురుకాల్పుల్లో 8 మంది నక్సలైట్లు, ఒక భద్రతా సిబ్బంది మృతిచెందారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. అబుజ్‌మాడ్ అడవుల్లో ఇవాళ ఉదయం ఎన్‌కౌంటర్ మొదలైంది. నారాయణపుర్, కంకేర్, దంతేవాడ, కొండగావ్ జిల్లాలకు చెందిన భద్రతా దళాలు యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపడుతున్న సమయంలో ఎదురుకాల్పులు జరిగినట్లు రాయ్‌పూర్ సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఇంకా అక్కడ ఫైరింగ్ నడుస్తున్నట్లు చెప్పారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, 53 బెటాలియన్ ఐటీబీపీకి చెందిన దళాలు జూన్ 12వ తేదీన కూంబింగ్ ఆపరేషన్ మొదలుపెట్టాయి. ఎన్‌కౌంటర్‌కు చెందిన మరిన్ని వివరాలు అందాల్సి ఉన్నది.



# జల్సాలకు అలవాటుపడి..

# విమానాల్లో చోరీలు



**డేస్క్, నేటిధాత్రి:**
విమానాల్లో తిరుగుతూ మహిళల నుంచి బంగారు ఆభరణాలు కొట్టేస్తున్న దొంగను ఆర్‌జీఐ పోలీసులు అరెస్టు చేశారు. సదరు వ్యక్తి నుంచి కిలో వరకు బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి ప్రెస్‌మీట్‌లో వివరాలను వెల్లడించారు. ఢిల్లీకి చెందిన రాజేశ్ సింగ్ కపూర్ అనే వ్యక్తి జల్సాలకు అలవాటుపడి దొంగతనాలను మొదలుపెట్టారు. దాదాపు 110 రోజుల్లో 200 సార్లు విమానాల్లో తిరుగుతూ దొంగతనాలకు పాల్పడ్డాడు. కనెక్టివిటీ విమానాల్లో ప్రయాణిస్తూ ఒంటరిగా ఉన్న మహిళలే లక్ష్యంగా చేసుకొని బంగారు ఆభరణాలను తస్కరిస్తున్నట్లుగా గుర్తించారు. విమానం ఎక్కిన తర్వాత ఆ ఒంటరి మహిళ పక్కనే తన వెంబడి తీసుకువెళ్లే బ్యాగును విమానంలో సదరు మహిళ పక్కనే క్యాబిన్‌లో భద్రపరిచిన బ్యాగుల పక్కనే సదరు నిందితుడు బ్యాక్ పెడుతూ.. వాష్ రూమ్‌కు వెళ్లిన సందర్భంలో ఆయా మహిళల బ్యాంకులో నుంచి విలువైన ఆభరణాలను తీసుకొని తన బ్యాకులో వేసుకుంటూ వచ్చేవాడు. విమానం దిగి బయటకు వచ్చాక ఆ ఆభరణాలను పాన్ బ్రోకర్లకు విక్రయిస్తుండేవాడని డీసీపీ తెలిపారు. ఆర్‌జీఐ పోలీస్‌స్టేషన్‌తో పాటు రాచకొండ కమిషనరేట్ పరిధిలో నిందితుడిపై పదికిపైగా కేసులు నమోదయ్యాయని ఆయన పేర్కొన్నారు. నిందితుడు జల్సాలకు అలవాటుపడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు డీసీపీ వివరించారు. నిందితుడికి సహకరించిన మరో వ్యక్తి పరారీలో ఉన్నాడని చెప్పారు. నిందితుడి నుంచి దాదాపు కిలో బంగారం స్వాధీనం చేసుకున్నామన్నారు. అయితే, విమానాల్లో ప్రయాణించే సమయంలో మహిళలు జాగ్రత్తగా ఉండాలని.. ఏవైనా విలువైన వస్తువులు ఉంటే బ్యాగులను తమ వెంటనే ఉంచుకోవాలని సూచించారు.

# రూ.1.83కోట్ల విలువైన.. 10వేల లీటర్ల మద్యం నేలపాలు..!



రంగారెడ్డి ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పరిధిలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్స్‌ను శనివారం ఎక్సైజ్ అధికారులు ధ్వంసం చేశారు. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి డివిజన్ పరిధిలోని ఎక్సైజ్ పోలీస్ పరిధిలో గోవా, హార్యానా, ఢిల్లీతో సహ ఇతర రాష్ట్రాల నుంచి ఎక్సైజ్ పన్నులు చెల్లించకుండా తెలంగాణకు బస్‌లు, విమానాలు, వాహనాల్లో తీసుకువచ్చిన సమయంలో పట్టుబడిన మద్యం బాటిల్స్‌ను చాలాకాలంగా పోలీస్‌స్టేషన్లలో నిల్వ చేస్తూ వచ్చారు. ఈ మద్యం బాటిల్స్‌ను ఉన్నతాధికారుల అనుమతితో.. డిప్యూటీ కమిషనర్ దశరథ్ సమక్షంలో.. శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ పరిధిలో ధ్వంసం చేశారు. దాదాపు 686 కేసుల్లో 10,222 లీటర్ల మద్యం సీసాలను రోడ్డుపై పోసి రోడ్డు రోలర్‌తో తిప్పారు. దాంతో మద్యం అంతా ఏరులై నేలపై పారింది. ధ్వంసం చేసిన మద్యం విలువ రూ. 1.83కోట్లుకుపైగా ఉంటుందని డిప్యూటీ కమిషనర్ దశరథ్ తెలిపారు. వివిధ పర్యాటక ప్రాంతాల్లో మద్యం తక్కువ ధరకే వస్తుందని భావించి.. కొందరు కొనుగోలు చేసి.. ఎక్కువ ధరకు తెలంగాణలో అమ్మకాలు జరపవచ్చని కొందరు.. మరికొందరు సొంత అవసరాల కోసం తీసుకువస్తున్నారన్నారు. అయితే, ఓ రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మద్యం తీసుకువచ్చేందుకు అనుమతి ఉండాలన్నారు. మద్యం రవాణాకు పర్మిట్లు ఉండాల్సి ఉంటుందన్నారు. ఎవరూ అనుమతి లేకుండా మద్యం తీసుకురావొద్దని.. రవాణా చేస్తే ఎక్సైజ్ చట్టం మేరకు నేరంగా పరిగణించనున్నట్లు పేర్కొన్నారు. వివిధ కార్యక్రమాల్లో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగించినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

**సిటీబ్యూరో: నేటిధాత్రి:**
టెక్నాలజీని వాడుకోవడంలో సైబరాబాద్ పోలీసులు మరో ముందడుగు వేశారు. ప్రస్తుతం కమిషనరేట్ పరిధిలో సవాలుగా మారిన ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు వినూత్న రీతిలో డ్రోన్ కెమెరాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ డ్రోన్‌ల సహకారంతో ఎక్కడైనా ట్రాఫిక్ స్తంభిస్తే..ఆ ప్రదేశానికి వెంటనే డ్రోన్ కెమెరాలను పంపించి అక్కడి పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలిస్తారు. అదే సమయంలో సంబంధిత ట్రాఫిక్ సిబ్బందిని సమస్య ఉన్న ప్రదేశానికి పంపించి.. పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారు. అలాగే అసలు ట్రాఫిక్ స్తంభించడానికి గల కారణాలపై ప్రత్యేక దృష్టి పెడతారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సొసైటీ ఫర్ సైబర్ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో ట్రాఫిక్ పర్యవేక్షణ కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ డ్రోన్ కెమెరాలను వారం రోజుల కిందట అందుబాటులోకి తీసుకురాగా, సత్ఫలితాలిస్తున్నట్లు సైబరాబాద్ జాయింట్ కమిషనర్ (ట్రాఫిక్) జోయల్ డేవిస్ వెల్లడించారు.

# డ్రోన్‌లతో ట్రాఫిక్ పర్యవేక్షణ



# కేరళకు కువైట్ అగ్నిప్రమాద బాధితుల మృతదేహాలు



**కొచ్చి, నేటిధాత్రి:**
కువైట్ అగ్ని ప్రమాదంలో మరణించిన 31 మంది భారతీయులు, 23 మంది మలేషియన్ల మృతదేహాలు శుక్రవారం కొచ్చికి చేరుకున్నాయి. వాటిలో 23 భౌతికకాయాలు కేరళీయులవి కాగా.. ఏడు తమిళులవి, ఒక కన్నడిగుడిది. భారత వైమానిక దళ విమానంలో వాటిని తీసుకొచ్చారు. విదేశాంగ సహాయమంత్రి కీర్తి వర్ధన్ సింగ్ విమానంలో మృతదేహాల వెంట వచ్చారు. మరో 14 మృతదేహాలను అదే విమానంలో ఢిల్లీకి పంపించారు. కేరళ సీఎం విజయన్, కేంద్ర మంత్రి సురేశ్ గోపీతో సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు మృతులకు పుష్పాంజలి ఘటించారు. కువైట్‌కు కేరళ మంత్రిని అనుమతించకపోవడంపై ఆగ్రహం కువైట్‌లో మరణించిన, గాయపడిన భారతీయులకు అందించే సహాయ చర్యలను సమన్వయం చేయడానికి కేరళ ఆరోగ్య మంత్రి వీణా జార్జ్‌కు కేంద్రం అనుమతి ఇవ్వకపోడంపై కేరళ సీఎం విజయన్, కాంగ్రెస్ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశాయి.

# శ్వాసతో క్యాన్సర్‌ను గుర్తించగల తూనీగలు



**న్యూయార్క్, నేటిధాత్రి:**
మన శ్వాసను బట్టి మనకు ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్నదా? లేదా? అని గుర్తించే శక్తి తూనీగలకు ఉన్నదని శాస్త్రవేత్తలు తాజాగా తేల్చారు. శునకాల మాదిరే కీటకాలు కూడా వాసనలు సరిగ్గా గుర్తించగలవని అమెరికాలోని మిషిగన్ స్టేట్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తెలిపారు. ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్న వ్యక్తి శ్వాస ద్వారా బయోమార్కర్లను తూనీగలు గుర్తించాయని వెల్లడించారు. ల్యాబ్‌లో నిర్వహించిన పరీక్షల్లో ఈ ఆశ్చర్యకర విషయం వెలుగులోకి వచ్చిందని వివరించారు. దాదాపు 20 తూనీగలపై చేసిన పరీక్షల్లో కచ్చితమైన ఫలితాలు సాధించామని పేర్కొన్నారు.







# ప్రతిభావంతుల్ని ప్రోత్సహించడమే ఆర్జీవీ యువర్ ఫిల్మ్ కాంటెస్ట్ లక్ష్యం

సినీరంగంలోకి రావాలనుకునే ఔత్సాహికులను ప్రోత్సహించడమే ఆర్జీవీ యువర్ ఫిల్మ్ కాంటెస్ట్ లక్ష్యమని చెప్పారు దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ కాంటెన్ట్ వివరాలను వెల్లడించారు. రామ్‌గోపాల్‌వర్మ మాట్లాడుతూ 'ప్రతిభ ఉండి ప్రపంచానికి తెలియాల్సిన వారు చాలా మంది ఉన్నారు. ఇండస్ట్రీకి దూరంగా ఉంటూ అవకాశాలను పొందలేకపోతున్న వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఈ కాంటెస్ట్‌ను నిర్వహించాం. దీనికి 400 ఎంట్రీలు వచ్చాయి. వీటిని షార్ట్‌లిస్ట్ చేసి 11 షార్ట్‌ఫిల్మ్స్‌ను ఎంపిక చేశాం. సోషల్‌మీడియాలో ఓటింగ్ నిర్వహించి బెస్ట్ డైరెక్టర్‌గా ఎంపికైన వారికి మా సంస్థలో అవకాశం ఇవ్వబోతున్నాం. ఒక్క డైరెక్షన్ విభాగంలోనే కాదు కెమెరామెన్, మ్యూజిక్ డైరెక్షన్ ఇలా ప్రతి క్రాఫ్ట్‌లో టాలెంట్ ఉన్న వారిని ఎంపిక చేస్తున్నాం. లఘు చిత్రాల్లో నిర్మాణ విలువల కంటే కాన్సెప్ట్‌ను ఎంత బాగా ప్రజెంట్ చేశారనే అంశాన్నే పరిగణలోకి తీసుకున్నాం' అన్నారు.



# తుఫాన్‌లా చెలరేగిపోతానంటున్న విజయ్ ఆంటోనీ

విజయ్ ఆంటోనీ కథానాయకుడిగా రూపొందుతోన్న చిత్రం 'తుఫాన్'. విజయ్ మిల్టన్ ఈ చిత్రానికి దర్శకుడు. కమల్ బోరా, డి.లలితా, బి.ప్రదీప్, పంకజ్ బోరా నిర్మాతలు. నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా ఫస్ట్ సింగిల్‌ని మేకర్స్ విడుదల చేశారు. తుఫాన్‌లా..' అంటూ సాగే ఈ పాటను భవ్యశ్రీ రాయగా.. విజయ్ ఆంటోనీ, అచ్చు రాజమణి కలిసి స్వరపరిచారు. హైమత్ మహమ్మద్ ఆలపించారు. హీరో పాత్రలోని సంఘర్షణని ఆవిష్కరిస్తూ ఈ పాటను తెరకెక్కించడం జరిగిందని మేకర్స్ చెబుతున్నారు. శరత్‌కుమార్, సత్యరాజ్, డాలీ ధనంజయ, మేఘా ఆకాశ్, మురళీశర్మ, పృథ్వీ అంబర్, శరణ్య పొన్వన్నన్ విజయ్ తదితరులు నటించిన ఈ చిత్రానికి రచన, సినిమాటోగ్రఫీ, డైరెక్షన్: విజయ్ మిల్టన్.



# రవితేజ 'మిస్టర్ బచ్చన్' నుంచి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్

టాలీవుడ్ మాస్ మహరాజా రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన టైటిల్ పోస్టర్‌లో రవితేజ తన ఫేవరేట్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ పోజ్‌లో కనిపిస్తూ మూవీ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాడు. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా షూటింగ్ సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. తాజాగా మూవీ కంప్లీట్ అయినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా దర్శకుడు హరీశ్ శంకర్ ఒక ప్రమోషనల్ వీడియో విడుదల చేశాడు. ఈ వీడియోలో రవితేజ అభిమాని వచ్చి హరీశ్ శంకర్‌ను నేను రవితేజ డై హార్డ్ ఫ్యాన్ అన్న అంటాడు. ఆ తర్వాత మూవీ నుంచి ఎదైనా అప్‌డేట్ ఇవ్వమని కోరతాడు. దీనికి హరీశ్ శంకర్ మాట్లాడుతూ.. షూటింగ్ అయిపోయింది. ఇక అప్‌డేట్‌లే మిగిలి ఉన్నాయి. గ్లింప్స్, టీజర్, ట్రైలర్‌లు అవి అందరు ఇచ్చేవే మనం ఈసారి కొత్తగా ప్లాన్ చేద్దాం. ఈసారి ఒక షో రీల్ వదులుదాం. అందులో డైలాగ్స్ ఉండవు అంటూ హరీశ్ శంకర్ తెలిపాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. షాక్, మిరపకాయ్ సినిమా తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. రవితేజ ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపించనున్నాడు.

# లేడీ బాస్ హంగామా

యువతరంలో మంచి క్రేజ్ ఉన్న కథానాయికల్లో శ్రీలీల ఒకరు. అరంగేట్రం చేసిన అనతికాలంలోనే ఈ అచ్చ తెలుగు అందం భారీ చిత్రాల్లో అవకాశాలను సంపాదించుకొని సత్తా చాటింది. ప్రస్తుతం ఈ భామ నితిన్ సరసన 'రాబిన్‌హుడ్' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్నది. డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం కథానాయిక శ్రీలీల పుట్టిన రోజుని పురస్కరించుకొని లేడీ బాస్ నీరా వాసుదేవ్‌గా ఆమె పాత్రను పరిచయం చేస్తూ వీడియో విడుదల చేశారు. 'సునామీలో టీ సైలెంట్‌గా ఉండాలి. నా ముందు నువ్వు సైలెంట్‌గా ఉండాలి' అని శ్రీలీల చెప్పిన డైలాగ్ హైలైట్‌గా నిలిచింది. ఈ సినిమాలో శ్రీలీల కాస్త గర్విష్టి అయిన లేడీ బాస్‌గా కనిపిస్తుందని, నితిన్ క్యారెక్టర్‌కు పూర్తి భిన్నంగా ఆమె పాత్ర సాగుతుందని చిత్ర బృందం ే ఎర్కొంది. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సాయిశ్రీరామ్, సంగీతం: జీవీ ( పకాష్ కుమార్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, రచన-దర్శకత్వం: వెంకీ కుడుముల.



# పరమేశ్వరుడి ఆజ్ఞ 'కన్నప్ప'

'కన్నప్ప ప్రతి తరానికి కనెక్ట్ అవుతుంది. ధూర్జటి విరచిత శ్రీకాళహస్తీశ్వర మహాత్యాన్ని ఈ సినిమాలో ఆవిష్కరించాం. వివిధ భాషల్లోని అగ్ర నటుల్ని ఈ చిత్రంలో భాగం చేశాం' అన్నారు సీనియర్ నటుడు మంచు మోహన్‌బాబు. శుక్రవారం జరిగిన 'కన్నప్ప' టీజర్ రిలీజ్ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంచు విష్ణు టైటిల్ రోల్‌లో ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మంచు మోహన్‌బాబు మాట్లాడుతూ 'ప్రభాస్ కోసం కృష్ణంరాజు ఈ కథను సిద్ధం చేశారు. మేము అడిగిన వెంటనే ఆయన కథను ఇచ్చారు. పరమేశ్వరుడు ఇచ్చిన ఆజ్ఞతోనే ఈ సినిమా తీయడానికి ముందుకొచ్చాం. నిర్మాతగా ఈ సినిమా నాకు ఎంతో సంతృప్తినిస్తున్నది' అన్నారు. కన్నప్ప మైథాలజీ చిత్రం కాదని, రెండో శతాబ్దంలో చోళ రాజుల కాలంలో జరిగిన నిజమైన కథ ఇదని, చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని మంచు విష్ణు తెలిపారు. అపరశివ భక్తుడి కథగా 'కన్నప్ప' అందరిని ఆకట్టుకుంటుందని దర్శకుడు ముఖేష్‌కుమార్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.



# అల్లు అర్జున్ 'పుష్ప 2' వాయిదా..? రేసులోకి రామ్ 'డబుల్ ఇస్మార్ట్'.!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ పుష్ప 2. బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రైజ్' కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతుంది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రష్మిక కథానాయికగా నటిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది. ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు మేకర్స్. అయితే షూటింగ్ ఇంకా పెండింగ్ ఉండటంతో ఈ సినిమా విడుదల వాయిదా పడనున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలు నిజం అని తెలుస్తుంది. ఎందుకంటే ఈ రేసులోకి మరో స్టార్ హీరో వచ్చి చేరాడు. టాలీవుడ్ ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కాంబోలో వస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌లో డబుల్ ఇస్మార్ట్ ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాను ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు పోస్టర్ విడుదల చేశారు. దీంతో పుష్ప మూవీ విడుదల వాయిదా పడుతుందని వస్తున్న వార్తలకు బలం చేకురినట్లయింది.



# బెడిసి కొట్టిన కాంగ్రెస్ ముక్త భారత్ !

**నేటిధాత్రి డెస్క్:**
కాంగ్రెస్ ముక్త భారత్ అంటూ మోడీ చేసిన ప్రకటన..బూమరాంగ్ అయ్యింది. తొలుత ఈ నినాదంతో కొందరు ఆనందించారు. నిజమే ...వారసత్వ రాజకీయం ఎందుకులే అని ప్రజలు అనుకున్నారు. కానీ మోడీ పిలుపునకు అనుగుణంగా పాలన చేయలేకపో యారు. ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ..ముందుకు సాగివుంటే కాంగ్రెస్ ముక్త భారత పనిచేసివుండేది. కానీ మోడీ కేవలం కాంగ్రెస్‌ను బూచిగా చూపి, సమస్యల పరిష్కారం లో పూర్తిగా విఫలం అయ్యారు. అంతేగాకుండా గతంకన్నా దుర్లభంగా జనం బతుకులు మార్చారు. గతరెండు పర్యాయాలు గెలిచేసరికి ఇక తనకు తిరుగులేదని భావించారు. ఆర్‌ఎస్‌ఎస్‌ను కూడా దూరం పెట్టారు. పార్టీలో సీనియర్లను ముందే తొక్కిపెట్టారు. రాహులన్‌ను వ్యక్తిగతంగా టార్గెట్ చేశారు. కేసులు పెట్టించి నానా ఇక్కట్లకు గురి చేశారు. విపక్ష సిఎంలను అరెస్ట్ చేయించారు. విపక్ష పార్టీల నేతలనే టార్గెట్ చేసి ఇడి, ఐటి కేసులతో వేధించారు. వెరసి మొన్నటి ఎన్నికల్లో మోడీ ఓ రకంగా చెప్పాలంటే ఓటమి పాలయ్యారు. ఇప్పుడు బలపరుస్తున్న ఎన్‌డిఎ నేతలు ప్లేట్ ఫిరాయిస్తే కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. వారణాసిలో మా చెల్లి ప్రియాంకను నిలిపివుంటే..మోడీ ఓడిపోయేవారని రాహుల్ చేసిన వ్యాఖ్యలు అక్షరాల నిజం. అక్కడ ప్రియాంక నిలిచివుంటే పరిస్థితి మరోలా ఉండేది. రాహుల్ ఎక్కడా విజయం సాధించలేరని సాక్షాత్తు మోడీయే ప్రచారం చేసినప్పటికీ రాహుల్ గాంధీయే ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా ఇప్పుడు మోడీకి దీటుగా నిలబడ్డారు. గత పదేళ్ల కాలంలో ఏకచ్ఛత్రాధిపత్యం వహించిన ఎన్‌డిఎ ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో విపక్షాల గొంతు వినిపించకుండా, చర్చకు అవకాశం ఇవ్వకుండా కర్రపెత్తనంతో వ్యవహరించి బుల్‌డోజ్‌లా దూసుకుపోయింది. ఈ నేపథ్యంలో గత లోక్‌సభలో బిల్లులు ప్రవేశపెట్టి ఏకపక్షంగా పాస్ చేయించుకున్నారు. ఎన్‌డిఎ మందబలంతో ఆమోదం పొందగలిగాయి. కొన్ని ప్రాంతీయ పార్టీలు భయంతో మద్దతు ఇచ్చాయి. ఇదంతా విపక్షాల గొంతు వినిపించకుండా చేసినవే నన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అలాంటి దూకుడు పని చేయదని మోడీ గుర్తించాలి. తన వైఫల్యాలే కాంగ్రెస్‌కు ఊపిరి పోశాయని గుర్తించాలి. అవతలి పక్షం ఇప్పుడు బలంగా ఉంది. ఎన్‌డిఎ పసక్షాల ఎంపి లంతా తలచుకుంటే మోడీ ఖేల్ ఖతమని గుర్తించాలి. పార్లమెంట్ అంటేనే ప్రజల సమస్యలపై చర్చించడం అన్న విధానానికి తూట్లు పొడిచారు. వాజ్‌పేయ్, అద్వానీల హయాంలో పార్లమెంటులో ప్రజాస్వామ్య బద్ధంగా చర్చలు సాగేవి. బిల్లులపై చర్చించేవారు. ఎందుకు బిల్లుల అవసరముందో చెప్పే వారు. కానీ మోడీ పదేళ్ల ప ఆలనలో ఒక్క బిల్లుపైనా చర్చించలేదు. వచ్చేనెల పార్లమెంట్ సమావేశాల్లో ఇక మోడీ ద్వయం హుందాగా వ్యవహరించి, విపక్షాలకు చర్చ చేసే అవకాశం ఇవ్వాలి. తమ పాతపద్దతులను, వాసనలు వదులుకుని పార్లమెంట్‌కు రావాల్సి ఉంటుంది. సభలో ఏకాభిప్రాయంతో ఆచితూచి ముందుకెళ్లక తప్పదు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ముందు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల సమస్యలు, రైతుల సమస్యలు సవాలుగా ఉంటున్నాయి. వీటిని పరిష్కరించవలసి ఉంటుంది. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, పశ్చిమ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలను పీడిస్తున్న వ్యవసాయ సంక్షోభం కేంద్రం పరిష్కరించడం తక్షణ కర్తవ్యం. వ్యవసాయ రంగంలో అనుభవం సంపాదించిన శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధిశాఖల మంత్రిగా కేంద్రం నియమించి మంచి పనిచేశారు చౌహాన్ మధ్యప్రదేశ్‌లో వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించగలిగారు. కేంద్రం కీలకమైన శాఖలను తన పాత మంత్రులకే అప్పగించి సంకీర్ణంలో భాగస్వాములైన మిత్ర పక్షాలకు మొక్కుబడి శాఖలిచ్చి బుజ్జగించింది. మిత్ర పక్షాలు కూడా దీనికి కట్టుబడక తప్పడం లేదు. ప్రాధాన్యమైన శాఖల కోసం మిత్రపక్షాలు డిమాండ్ చేసే అర్హత ఉన్నప్పటికీ, తమ మీద ఉన్న ఒత్తిళ్ల కారణంగా ఈ పార్టీలన్నీ కేంద్రసాయం కోసం ఆధారపడక తప్పడం లేదు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఆర్థిక అవసరాలు తీవ్రంగా ఉన్న దశలో స్వీకరిస్తున్నారు. రాజధాని నిర్మాణానికి, పథకాల అమలుకు కేంద్రం ఆర్థిక చేయూత తప్పనిసరి. ఇక బీహార్ సీఎం నితీశ్ కుమార్ పరిస్థితి కూడా ఇంతే. బీహార్ రాష్ట్రం కూడా అనేక పథకాలకు ఆర్థిక సాయం కోసం కేంద్రం వైపు చూస్తోంది. మోడీ కూడా ఈ అవకాశాలను కాదనలేరు. కొత్త ప్రభుత్వం మనుగడ



సాగించడానికి ఎప్పటి కప్పుడు ఏకాభిప్రాయ సాధనే అత్యవసరమవుతుంది. నోట్ల రద్దు, వ్యవసాయ బిల్లుల అమలు కోసం అప్పుడు పార్లమెంట్‌లో అంతగా చర్చ సాగలేదు. యూనిఫారం సివిల్ కోడ్, లేదా వన్ నేషన్, వన్ ఎలక్షన్ వంటి వివాదాస్పద అంశాలు సులభంగా చర్చకు రాలేదు. ఇప్పుడు విపక్షాల బలం గట్టిగానే ఉంది. ప్రధాని మోడీ పార్లమెంట్‌లో ఏ బిల్లుపైనా ఆమోదం సాధించాలంటే చర్చించి ఏకాభిప్రాయం సాధించడం కానీ లేదా స్థాయీ సంఘానికి పరిశీలనకు పంపించడం కానీ చేయక తప్పదు. అలాగే ఎన్‌డిఎ పక్షాలను కాదని అడుగు వేసే పరిస్థితి లేదు. అందువల్ల ఆచితూచి అడుగేయాలి. అలాగే ఇప్పుడంతా రాజీ రాజకీయాలు నడుస్తు న్నాయి. నేతలు తమ రాజకీయ వ్యూహాలకు పదను పెడుతున్నారు. ఒకప్పుడు ప్రతిపక్ష రాజకీయాలలో కీలక పాత్ర పోషించడంతో పాటు, ఎన్డీఏలో కూడా కీలక భాగస్వామిగా ఉండి, వాజపేయి ఏడేళ్లపాటు ప్రధానిగా ఉన్న సమయంలో ఎన్డీఎ కన్వీనర్‌గా ఉన్న చంద్రబాబు నాయుడు ఇప్పుడు రాజకీయంగా బలపడ్డార నే చెప్పాలి. జాతీయ స్థాయిలో బిజెపి చతికిలపడడంతో చంద్రబాబుకు కలసి పనిచేసే అవకాశం దక్కడం గమనార్హం. దీంతో మోదీ మళ్లీ ప్రధాని కావడంతో ఆయన ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్నారు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు జాతీయ రాజకీయాల్లో మళ్లీ అడుగు పెట్టారనే చెప్పాలి. నితీశ్ కుమార్, చంద్రబాబు, చిరాగ్ పాశ్వాన్, అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండేలు బలంగా ఉన్నారు. ఈ కారణంగా మోడీ దేశహితం కోసం, ప్రజాసంక్షేమం కోరి నిర్ణయాలు తీసుకోవాలి. ఉమ్మడి నిర్ణయాలే అసవరం అవుతాయి. కలసి సాగాల్సిన సమయంలో పార్లమెంటులో ప్రజాస్వామ్యయుతంగా ఉండాల్సిందే. స్థానిక పరిస్థితులను బట్టి కాంగ్రెస్, బీజేపీతో సర్దుబాటు చేసుకోవడం ప్రాంతీయ పార్టీలకు కొత్త కాదు. అయితే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఏర్పడ్డ టిడిపిని కాంగ్రెస్‌తో జతకట్టేందుకు గతంలో చంద్రబాబు వెనకాడ లేదు. అయితే ఇక్కడ బిజెపి కూడా తన రాజకీయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాజకీయాలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడున్న పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వ సహకారం లేకుండా ముందుకు కదలని పరిస్థితి ్ౖరభుత్వానికి ఉంది. ప్రాంతీయ పార్టీలు రాష్ట్రాల అవసరాల కోసం ఎవరితోనైనా జతకడతారు. అందువల్ల మోడీ జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది.

# స్పీకర్ పదవిపై అంతా గుంభనం

▸▸ పార్లమెంట్ సమావేశాల ముందే స్పష్టత

▸▸ విపక్షాలకు ఇచ్చేందుకు సిద్దంగా లేని బీజేపీ



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
దేశ ప్రధానిగా మూడవసారి నరేంద్ర మోదీ మొత్తం 72 మంది మంత్రులతో కలిసి ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. త్వరలోనే పార్లమెంట్ సమావేశాలు జరుగనున్న వేళ లోక్‌సభ స్పీకర్ ఎవరన్న చర్చ వస్తోంది. మంత్రివర్గ కూర్పు సమయంలో బిజెపి మహిళా ఎంపి పురందేశ్వరి పేరు చర్చకు వచ్చింది. కానీ ఎలాంటి చర్చా జరగడం లేదు. ఇప్పుడు రాజకీయ వర్గాల్లో సర్వత్రా వినిపిస్తున్న ఆసక్తికరమైన ప్రశ్న లోక్‌సభ స్పీకర్ ఎవరన్నదే. మోదీ ప్రభుత్వ ఏర్పాటులో కింగ్ మేకర్‌లుగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు,జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ఇద్దరూ లోక్‌సభ స్పీకర్ పదవిని ఆశిస్తున్నారంటూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడు తున్నాయి. అయితే అత్యంత కీలకమైన ఈ పదవిని ఇతరులకు ఇచ్చేందుకు బీజేపీ ముందుకు రాకపోవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో ఎన్‌డిఎ హయాంలో వాజ్‌పేయ్ ప్రధానిగా ఉన్న సమయంలో జిఎంసి బాలయోగి స్పీకర్‌గా ఉన్నారు. అయితే అప్పటికీ ఇప్పటికీ రాజకీయాలు మారాయి. ఇప్పుడు ఇతర పార్టీలకు స్పకీర్ పదవి ఇస్తే బిజెపి పట్టు కోల్పోతుందన్న వాదన ఉంది. భారత రాజ్యాంగం ప్రకారం లోక్‌సభ తొలి సమావేశానికి ముందు స్పీకర్ పదవి ఖాళీగా ఉంటుంది. అయితే భారత రాష్ట్రపతి ప్రొటెం–స్పీకర్‌ను నియమిస్తారు. కొత్త ఎంపీల చేత ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అనంతరం సభలో సాధారణ మెజారిటీతో లోక్‌సభ స్పీకర్‌ను ఎన్నుకోవాల్సి ఉంటుంది. స్పీకర్ ఎన్నికకు ప్రత్యేక నిబంధనలు ఏవీ లేకపోయినా.. రాజ్యాంగం, పార్లమెంటరీ రూల్స్‌ను దృష్టిలో ఉంచుకొని స్పీకర్ ఎన్నికను నిర్వహించాలి. గత రెండు లోక్‌సభల్లో బీజేపీకి స్పష్టమైన అధికారం ఉండడంతో తొలిసారి సుమిత్రా మహాజన్, ఈతరవాత ఓం బిర్లా సాధారణ మెజారిటీతో ఎన్నికయ్యారు. ఇప్పుడు ప్రభుత్వంలో కీలకంగా ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్ ఇద్దరూ రాజకీయ అనుభవ జ్ఞులు. సంకీర్ణ సర్కారు నిర్వహణలో దిట్టలు. రాజకీయ సంక్షోభాల సమయంలో స్పీకర్ పదవి ఎంతటి కీలకమైనదో బాగా అవగాహన ఉన్న నేతలు. సంకీర్ణ ప్రభుత్వాల్లో స్పీకర్ పదవి కీలకమైనదిగా రాజకీయ విశ్లేషకులు చెబుతుంటాయి. ఈ విషయాన్ని గ్రహించే ఇద్దరూ లోక్‌సభ పదవిని కోరుతున్నారు.
స్పీకర్ విలువపై బాగా అవగాహన కల్పించేలా గత రెండేళ్లుగా పలు రాష్ట్రాల్లో పాలక పక్షంలో తిరుగుబాట్లు వచ్చిన విషయం తెలిసిందే. అంతర్గత తిరుగుబాట్లు పార్టీల్లో చీలికలకు దారితీసిన పరిస్థితులు.. ప్రభుత్వాలు కుప్పకూలిన విషయాలు విదితమే. ఇటువంటి సందర్భాలలో స్పీకర్ పదవి చాలా కీలకంగా మారుతుంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం చట్టం కింద సభ్యులపై అనర్హత వేటు వేసే శక్తిమంతమైన హక్కు సభాపతికి ఉంటుంది. ఈ మేరకు స్పీకర్‌కు సంపూర్ణ అధికారం ఉంటుంది. మరోవైపు తన పార్టీని విచ్ఛిన్నం చేసేందుకు బీజేపీ ప్రయత్నిచ్చిందంటూ గతంలో నితీశ్ కుమార్ ఒకసారి ఆరోపించారు. అటువంటి పరిస్థితుల్లో స్పీకర్ పదవి చక్కటి అస్త్రమని భావిస్తుంటారు. ఈ కారణంగానే కింగ్‌మేకర్‌లుగా టీడీపీ, జేడీయూ పార్టీలు అత్యంత వ్యూహాత్మకంగా లోక్‌సభాపతి స్థానాన్ని ఆశిస్తుండ వచ్చునని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. పార్లమెంటరీ వ్యవస్థలో లోక్‌సభ స్పీకర్ పదవి చాలా కీలకమైనది. సభను నడిపే వ్యక్తిగా స్పీకర్ పార్టీలకతీతంగా పారదర్శకంగా వ్యవహరించాలి. ఒక నిర్దిష్ట పార్టీకి చెందిన వ్యక్తే అయినప్పటికీ స్పీకర్‌గా ఎన్నికైన తర్వాత మాత్రం అన్ని పార్టీలను సమానంగా చూడాలి. సభలో అందరికీ సమాన అవకాశాలు ఇవ్వాలి. నాలుగో లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికైన తర్వాత కాంగ్రెస్ దిగ్గజం నీలం సంజీవ రెడ్డి పారదర్శకంగా నడుచుకునేందుకుగానూ ఏకంగా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆ తర్వాత ఎవరూ ఈ విధంగా తమ పార్టీలకు రాజీనామా చేయలేదు. అయితే పీఏ సంగ్మా, సోమనాథ్ ఛటర్జీ, మీరా కుమార్ వంటి ఇతర మాజీ స్పీకర్లు అధికారికంగా పార్టీకి రాజీనామా చేయకపోయినప్పటికీ తాము సభకు సంబంధించినవారమని, పార్టీకి చెందిన వ్యక్తులం కాదని తెగేసి చెప్పారు. కాగా 2008లో లోక్‌సభ స్పీకర్ విషయంలో ఆసక్తికరమైన పరిణామాం జరిగింది. యూపీఏ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం సందర్భంగా పార్టీ సూచనలను పట్టించుకోలేదనే కారణంగా నాటి స్పీకర్ సోమనాథ్ ఛటర్జీని సీపీఎం పార్టీ నుంచి బహిష్కరించింది. ఈ క్రమంలో స్పీకర్ పదవి అవకాశం వచ్చినప్పుడు బలంగా ఉంటుంది. అందుకే సంకీర్ణ సమయాల్లో ఇది చాలా ముఖ్యం. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక కొత్తగా ఎన్నికైన లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక కోసం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమవుతుంది. ఈ ప్రత్యేక సమావేశాలు జూన్ 24న ప్రారంభమై జులై 3న ముగుస్తున్నాయి. తొలి రెండు రోజులు కొత్త ఎంపీల ప్రమాణ స్వీకారంతోనే సరిపోతుంది. మొత్తం 543 మంది సభ్యులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. సభలో సీనియర్ సభ్యుడిని రాష్ట్రపతి ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తారు. 18వ లోక్‌సభకు ఎన్నికైన సభ్యుల్లో మధ్యప్రదేశ్‌లోని తికంగఢ్ స్థానం నుంచి బీజేపీ తరఫున గెలుపొందిన వీరేంద్ర కుమార్, కేరళకు చెందిన కాంగ్రెస్ ఎంపీ కొడిక్కున్నిల్ సునీల్ సీనియర్ సభ్యులుగా ఉన్నారు. ఇద్దరూ 8 పర్యాయాలు లోక్‌సభకు గెలుపొందారు. అయితే వీరిలో వీరేంద్ర కుమార్‌ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకున్నందున కాంగ్రెస్ సభ్యుణ్ణి ప్రొటెం స్పీకర్‌గా తీసుకుంటారా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. జూన్ 26న లోక్‌సభ స్పీకర్ ఎన్నికల జరగనుంది. ఈ పదవి కోసం రేసులో పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీగా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరి పేరు రేసులో వినిపిస్తోంది. కేంద్ర మంత్రివర్గంలో ఆమెకు చోటు కల్పించలేదు కాబట్టి 'నారీశక్తి' నినాదంలో భాగంగా ఆమెకు స్పీకర్ పదవి కట్టబెట్టే అవకాశం ఉందన్న విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే అనూహ్య నిర్ణయాలు తీసుకునే మోదీ–షా ద్వయం ఈసారి స్పీకర్‌గా ఎవరికి అవకాశం కల్పిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# బడ్జెట్ పద్దులపైనే అందరి దృష్టి

➤ సంకీర్ణంలో కేటాయింపులపై సర్వత్రా చర్చ

➤ నిర్మలమ్మ ఏకపక్ష నిర్ణయాలకు కాలం చెల్లినట్లే



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
వరుసగా మూడోసారి కొలువుదీరిన మోదీ సర్కార్, ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌పై కసరత్తు ప్రారంభించింది. త్వరలో ప్రారంభమయ్యే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కాకుండా.. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ కసరత్తులో భాగంగా నార్త్‌బ్లాక్‌లోని ఆర్థిక శాఖ కార్యాలయంలో సందర్శకుల ప్రవేశంపై ఆంక్షలు ప్రారంభ మయ్యాయి. సాధారణంగా ప్రతి ఏటా బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెడుతారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన 'ఓటాన్ అకౌంట్' బ్జడెట్ మాత్రమే ప్రవేశపెట్టాల్సి వచ్చింది. ఇది ఎన్నికలు ముగిసి, కొత్త ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే వరకు మాత్రమే అమల్లో ఉంటుంది. ఎన్నికల తర్వాత వచ్చే ప్రభుత్వానికే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అధికారం ఉంటుంది. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ గెలుపొంది సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే 2014, 2019 మాదిరిగా బీజేపీకి సొంతంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజారిటీ రాలేదు. గత రెండు పర్యాయాలు తాము కోరుకున్న రీతిలో బడ్జెట్‌ప్రవేశపెడుతూ వచ్చిన మోదీ సర్కారు, త్వరలో ప్రవేశపెట్టనున్న పూర్తిస్థాయి బడ్జెట్‌పై గుత్తాధిపత్యం కొనసాగిస్తుందా లేక మిత్రపక్షాల డిమాండ్లకు చోటిస్తుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. కొత్త ప్రభుత్వంలోనూ కీలకమైన ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మల సీతారామన్‌ను కొనసాగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఆర్థికశాఖ మంత్రిగా ఆమె ఇప్పటికే 6 పర్యాయాలు బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్ రూపకల్పన సందర్భంగా వివిధ వర్గాలతో సమావేశాలు నిర్వహించడం, వారి ఆకాంక్షలను తెలుసుకుని తదనుగుణంగా బడ్జెట్ తయారుచేయడం ఆనవాయితీ. ఆ ప్రకారం రైతు సంఘాల నుంచి వ్యాపారవర్గాల వరకు అందరినీ కలుస్తుంటారు. ప్రస్తుతం ఆ ప్రక్రియ మళ్లీ మొదలైంది. అయితే బడ్జెట్‌పై కోటి ఆశలతో ఎదురుచూసేది మాత్రం వేతన జీవులే. రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి సంపాదించిన సొమ్ములో ఆదాయపు పన్ను రూపేణా కేంద్ర ప్రభుత్వం ముక్కుపిండి వసూలు చేయడంతో పాటు పరోక్షంగా అనేక రూపాల్లో పన్నుల దాడికి గురవుతుంటారు. వందలు, వేల కోట్లు ఆర్జించే వ్యాపార, పారిశ్రామిక వర్గాల్లో చాలా వరకు తప్పుడు లెక్కలు చూపించి పన్ను ఎగవేస్తుంటారు. ఈ పరిస్థితుల్లో సామాన్య వేతన జీవులు ప్రభుత్వం తమపై మోపుతున్న పన్ను భారాన్ని తగ్గిస్తుందా అని ఆశగా ఎదురుచూస్తుంటారు. ఇప్పటికే 6 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్‌పై వేతన జీవులకు సదభిప్రాయం లేదు. ఈసారైనా తమపై కరుణచూపి పన్ను శ్లాబుల్లో మార్పుల రూపంలోనో.. లేక పన్ను మినహాయింపుల రూపంలోనో ఊరట కల్గిస్తారా అని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇదే మాదిరిగా వ్యవసాయ, వ్యాపార, తయారీ రంగాల వారు కూడా ఈ బ్జడెట్ ద్వారా తమకు లభించే ప్రోత్సాహకాలు, పన్ను రాయితీల గురించి ఎదురు చూస్తుంటారు. దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే ప్రభుత్వం వద్ద దండిగా నిధులుండాలి. ప్రభుత్వ గడించే ఆదాయంలో పన్నులు, సుంకాల రూపంలోనే ఎక్కువగా ఉంటుంది. పన్ను రేట్లు తగ్గిస్తే ఆదాయం తగ్గుతుంది. ఆదాయం తగ్గితే అభివృద్ధి తగ్గుతుంది. కాబట్టి ఇదొక అంతులేని కథలా కొనసాగుతుంది.మరోవైపు లోక్‌సభతో పాటు రాజ్యసభ 264వ సెషన్ జూన్ 27 నుంచి ప్రారంభమవుతుంది. అంటే లోక్‌సభ తొలి రెండు రోజులు సభ్యుల ప్రమాణ స్వీకారం, మూడో రోజు స్పీకర్ ఎన్నిక పూర్తిచేసిన తర్వాత రాజ్యసభ మొదలవుతుంది. అదే రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం ఉంటుందని పార్లమెంట్ వర్గాలు వెల్లడించాయి. ప్రతియేటా బడ్జెట్ సమావేశాల్లో ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగించారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లోనే రాష్ట్రపతి ప్రసంగం ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రసంగం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఏం చేయదల్చుకుందో చెప్పే ప్రయత్నం చేస్తుంది.

# జగన్ లోటస్‌పాండ్ ఇంటిముందు ఆక్రమణలు

**రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు కూల్చివేత**

**హైదరాబాద్,నేటిధాత్రి:**
వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రేవంత్ సర్కార్ ఊహించని ఝలక్ ఇచ్చింది. హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో జగన్ ఇంటి ముందు ఉన్న అక్రమ నిర్మాణాలపై జీహెచ్‌ఎంసీ కొరడా ఝులిపించింది. జగన్ ఇంటిముందు ఉన్న అక్రమ నిర్మాణాలను ఒక్కొక్కటిగా అధికారులు కూల్చివే స్తున్నారు. గతంలో జగన్ భద్రత కోసం రోడ్డును ఆక్రమించి మరీ గదులను సిబ్బంది నిర్మించడం జరిగింది. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగిస్తున్నారు. నివాసం ముందున్న అక్రమ నిర్మాణాలను జీహెచ్‌ఎంసీ అధికారులు కూల్చివేశారు. లోటస్ పాండ్ వద్ద అక్రమంగా నిర్మించిన పోలీస్ సెక్యూరిటీ షెడ్లను జీహెచ్‌ఎంసీ తొలగించింది. రహదారికి అడ్డుగా ఉన్నాయన్న ఫిర్యాదుతో జీహెచ్‌ఎంసీ అధికారులు మూడు షెడ్లను కూల్చేశారు. అక్రమ నిర్మాణాలు
తొలగించాలని లోటస్ పాండ్ సిబ్బందికి జీహెచ్‌ఎంసీ, పోలీసులు నిన్ననే ఆదేశాలు జారీ చేశారు. రహదారి పక్కనే అక్రమ నిర్మాణాలతో రాకపోకలకు ఇబ్బంది మారిందని ఫిర్యాదు అందడంతో ఈ మేరకు చర్యలు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై జీహెచ్‌ఎంసీ అధికారులకు సామాన్య ప్రజలు, వాహనదారులు ఫిర్యాదులు చేశారు. ఈ వరుస ఫిర్యాదులో రంగంలోకి దిగిన అధికారులు కూల్చివేతలు ప్రారంభించారు. కాగా.. పోలీస్ బందోబస్తు మధ్య జగన్ ఇంటి ముందు నిర్మాణాలను అధికారులు కూల్చివేసారు.

# కాలాన్ని వశం చేసుకోవడం దుర్లభం !

**తిరుమల,నేటిధాత్రి:**
కాలం భగవంతుని స్వరూపం. ఈ సష్టిలో అత్యంత బలమైనది కాలమే. కాలానికి సమస్త జీవరాశీ వశపడవలసిందే. కాలానికి లొంగకుండా బతకగలిగినది ఈ సృష్టిలో ఏదీ లేదు. అందుకే శ్రీ మద్ రామాయణంలో కాలం గురించి చెబుతూ...' కాలోహి దురతి క్రమః' అంటారు మహర్షి. అంటే ..కాలాన్ని దాటడం, తనకు వశం చేసుకోవడం, దాన్ని కదలకుండా చేయగలగడం...లోకంలోఎవరికీ సాధ్య పడదు?అని. సాధారణ సిద్దాంతంలో అందరూ కాలానికి వశపడవలసిందే.కాలంలో పుడతారు, కాలంలో పెరుగుతారు, కాలంలోనే శరీరాన్ని విడిచి పెడతారు. అందరూ కాలానికి వశపడి ఉంటారు. కానీ ఎవడు భగవంతుడిచ్చిన జీవితం అనబడే ఈ శరీరంతో ఉండగలిగిన కాలాన్ని సద్వినియోగం చేసుకుంటాడో వాడు తన శరీరాన్ని విడిచి పెట్టేసిన తరువాత కూడా కీర్తి శరీరుడిగా నిలబడిపోతాడు. ఆయనకి కీర్తే శరీరం అవుతుంది. ఆయన కాలంతో సంబంధం లేకుండా యుగాలు దాటిపోయినా కూడా కొన్ని కోట్ల మందికి ప్రేరణగా అలా నిలబడిపోతాడు. అందుకే మనుష్యుని జీవితంలో అన్నిటికన్నా అత్యంత ప్రధానమైనదిగా చెప్పబడేది ? కాలం విలువను గుర్తించడం. ఆ కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం. ఎవడు కాలం విలువని గుర్తించలేడో ఎవడు కాలాన్ని సద్వినియోగం చేసుకోలేదో వాడు కాలగర్భంలో కలిసిపోతాడు. ఆ జీవితం ఏ విధంగా కూడా ఉపయోగకరం కాదు. తనను తాను ఉద్ధరించుకోవడానికిగానీ, మరొకరిని ఉద్ధరించడానికిగానీ పనికిరాడు.

# స్పందనకు సరికొత్త రూపం



➤ ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదికగా మార్పు

➤ ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత

➤ మంగళగిరి ప్రజల కోసం లోకేశ్ ప్రత్యేక ఏర్పాట్లు

**అమరావతి,నేటిధాత్రి:**
ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పాటైన తెదేపా ప్రభుత్వం వ్యవస్థల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా గతంలో స్పందన పేరిట చేపట్టిన వ్యవస్థలో పూర్తిస్థాయి మార్పులు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. 'స్పందన' పేరును తొలగించి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థగా కొనసాగించాలని ఉత్తర్వులను జారీ చేసింది. ఇక నుంచి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రస్సల్ సిస్టమ్ పేరుతో ఫిర్యాదుల స్వీకరణ చేపట్టాలని కలెక్టర్లకు ఆదేశాలిచ్చింది. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేసింది. ప్రజలకు మరింత అందుబాటులో ఉండేలా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. కలెక్టరేట్లలో ప్రతి సోమవారం కలెక్టర్లు, అధికారులు ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ తక్షణమే అమలుకు సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలావుంటే మంగళగిరి ప్రజల కోసం 'ప్రజా దర్బార్' నిర్వహించినట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా చాలా సేవా కార్యక్రమాలు చేశామన్నారు. భారీ మెజార్టీతో గెలిచిన తనపై బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. నియోజకవర్గం లో అందుబాటులో ఉన్న రోజుల్లో ప్రజలను కలుస్తామని చెప్పారు. ఉదయం 8 గంటలకు ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకుంటామన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసినట్లు వివరించారు. నారా లోకేశ్ మంగళగిరి ప్రజల కోసం ఉండవల్లిలోని నివాసంలో ఉదయం 8 గంటల నుంచి 'ప్రజా దర్బార్' నిర్వహించారు. దీంతో సమస్యలు విన్నవించేందుకు నియోజకవర్గ ప్రజలు తరలివచ్చారు. వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వీలైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామని లోకేశ్ వారికి హామీ ఇచ్చారు. ఆయా విభాగాల్లో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇకపోతే పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు ఇకపై తరచూ పార్టీ కార్యలయానికి వెళ్లేలా చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేశారు. పార్టీ కార్యాలయంలో మంత్రులు కూడా అందుబాటులో ఉండేలా కార్యాచరణ చేశారు. పార్టీ – ప్రభుత్వం మధ్య సమన్వయానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు.

# కేసీఆర్ రాజకీయంగా దెబ్బతిన్నట్లే

**కాలు ముందుకు పెట్టేలని దుస్థితి**



**హైదరాబాద్,నేటిధాత్రి:**
కేసీఆర్ నైతికంగా బలహీనపడిపోయారు. కూతరు కవిత లిక్కర్ స్కామ్, ధరణి వ్యవహారం, ఫోన్‌ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ ఒపపందాల విచారణ వంటివి ఇప్పుడు మెడకు చుట్టుకుంటున్నాయి. రాష్ట్రంలో ఆయన బలమైన నాయకుడే అయినా, ఆ బలం జాతీయ స్థాయిలో నాయకుడిగా ఎదగడానికి ఉపయోగ పడలేదు. నితీశ్ కుమార్, అరవిండ్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ లాంటి వారు ఉత్తరాదికి చెందిన వారు కావడంతో వారికి వచ్చిన గుర్తింపు కెసిఆర్÷–కు రావడం లేదు. కెసిఆర్ స్వయంకృతం కూడా ఇందుకు కారణం. అవినీతి వ్యవహారాలను నడిపిన కారణంగా ఓటమి చెందడంతో ఇప్పుడు ఆయనపై ఉన్న భ్రమలు తొలగిపోయాయి. కేసులు చుట్టుముడుతున్నాయి. ఇవన్నీ తూచ్ అని తీసి పారేయడానికి లేదు. నైతిక పతనమే ఇందుకు కారణం. తెలంగాణలో తానేం చేసినా చెల్లుబాట వుతుందని నమ్మడం వల్లనే ఆయన ఎప్పటికప్పుడు నాలుక మడతేసారు. ప్రాంతీయ పార్టీల నాయకులు ఒకప్పుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం పాకులాడేవారు. ఇప్పుడు స్వప్రయోజనాల కోసం దేబిరించే పరిస్థితికి చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముందు మోకరిల్లితే చాలు స్వరాష్ట్రాలలో ఎన్ని తప్పులైనా చేయవచ్చు, ఎంత నిరంకుశంగానైనా పాలించవచ్చు అన్న ధోరణి ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రబలుతోంది. కేసీఆర్ ఇందుకు మినహాయింపు అని నిన్నటివరకు అమాయకంగా నమ్మినవాళ్లు ఇప్పుడు ఆశ్చర్యపోతున్నారు. ఉద్యమ పార్టీలు నైతికంగా పతనం కావడం కొత్త కాదు. బిహార్ నుంచి ఝార్ఖండ్ రాష్ట్రం విడివడటానికి కారణమైన ఝార్ఖండ్ ముక్తి మోర్చా గురించి తెలిసిందే. ఇప్పుడు బీఆర్‌ఎస్ వంతు వచ్చింది. ఇక మీదట జాతీయ రాజకీయాలలో అది చేద్దాం, ఇది చేద్దాం అని కేసీఆర్ అన్నప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవచ్చు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఒడిశా, కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో ప్రతిపక్షాల ఐక్యత అని పర్యటించిన కేసీఆర్, ఇకపై కాలు బయట పెట్టకపోవచ్చు. ఎవరెవరినో రప్పించుకుని బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్టు ప్రకటనలు చేసినా అదంతా ఉత్తిదే అని ఎన్నికల్లో ప్రజలు తీర్పును ఇచ్చారు. మొత్తంమీద కేసీఆర్ రాజకీయాల్లో రాటుదేలడం కాదుకదా, తట్టుడు రాయికే పడిపోయాడు.

# విమానాల్లో దొంగతనాలు అతడి స్పెషల్

➤ ఒంటరి మహిళలు లక్ష్యంగా ఆభరణాల చోరీ ➤ ఎట్టకేలకు శంషాబాద్ పోలీసులకు చిక్కిన గజదొంగ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
సాధారణంగా దొంగలు.. ఎవరూ లేని ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతుంటారు. ఇళ్లల్లోకి చొరబడి.. నగదు, బంగారం వంటి విలువైన వస్తువులు ఎత్తుకెళ్తారు. కానీ, ఓ దొంగ మాత్రం వినూత్నంగా ఆలోచించాడు. దొంగతనాలు చేసేందుకు విమానాలనే అడ్డగా మార్చుకున్నాడు. విమానాల్లో ప్రయాణిస్తూ దొంగతనాలు చేయడం మొదలెట్టాడు. ఒంటరి మహిళలే టార్గెట్ చేస్తూ.. చాలా ఈజీగా బంగారు ఆభరణాలు కొట్టేస్తున్నాడు. సరదాగా సాగిపోతున్న తన దొంగతనాలకు ఎట్టకేలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పోలీసులు చెక్ పెట్టారు. విమానాల్లో తిరుగుతూ దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగను ఆర్ జీఐ ఎయిర్ పోర్ట్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు..అతరి దగ్గర నుంచి సుమారు ఒక కిలో బంగారం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా డీసీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ... ఢిల్లీకి చెందిన రాజేష్ సింగ్ కపూర్ అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి.. దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. 110 రోజుల్లో ఏకంగా 200 సార్లు విమానాల్లో తిరుగుతూ.. దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. కనెక్టివిటీ విమానాల్లో ప్రయాణించి ఒంటరి మహిళలే లక్ష్యంగా ఈ దొంగతలకు పాల్పడుతున్నాడని చెప్పారు. విమానంలోని క్యాబిన్ లో భద్రపరిచిన ఒంటరి మహిళల బ్యాగుల పక్కనే నిందితుడు తన బ్యాగును పెట్టి.. వారు వాష్ రూమ్ కు వెళ్లిన వెంటనే అక్కడికి వెళ్లి సదరు మహిళల బ్యాగులో ఉండే విలువైన బంగారు ఆభరణాలను అతని బ్యాగులో పెట్టుకోవడం జరుగుతుందని చెప్పారు. తర్వాత విమానం దిగి బంగారు ఆభరణాలను పాన్ బ్రోకర్లకు అమ్మి డబ్బులు సంపాదిస్తున్నాడని తెలిపారు. ఆర్ జీ పోలీస్ స్టేషన్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో నిందితుడిపై పది కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. అతనికి సహకరిస్తున్న మరో




నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. విమానాల్లో ప్రయాణించే మహిళలు తమ వెంట తీసుకువెళ్లే బ్యాగులను జాగ్రత్తగా పెట్టుకోవాలని ప్రయాణికులకు సూచించారు.




# అనిత..

# ద హోం మినిస్టర్!







చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- పంతం నెగ్గింది...కలగన్నట్లే హోం మంత్రి పదవి వచ్చింది.
- పదేళ్ల క్రితం టీచర్.
- రాజకీయాలలోకి 2014 లో రాకెట్ లా దూసుకొచ్చారు.
- మొదటి సారి పాయకరావుపేట నుంచి ఎమ్మెల్యే అయ్యారు.



- అవమానం పొందిన చోటే మర్యాదలు పొందుతున్నారు.
- అడ్డుకున్న చోటే అధికారం చెలాయిస్తున్నారు.
- కాలానికే సమాధానం చెబుతున్నారు.
- ప్రతిపక్షంలో వుండి వైసిపిని చెడుగుడు ఆడుకున్నారు.
- ఇప్పుడు వైసిపి అంతు చూసే పనిలో వున్నారు.
- వైసిపి నేతలను శంకరగిరి మాణ్యాలు పట్టించనున్నారు.
- టిడిపి పోలిట్ బ్యూరో మెంబరయ్యారు.
- తెలుగు మహిళా అధ్యక్షురాలయ్యారు.
- ఇప్పుడు మళ్లీ రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు
- ఆ వెంటనే "అనిత అనే నేను"..

## అని మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు





**హైదరాబాద్,నేటిధాత్రి:** కష్టే ఫలి అనే పదానికి ఆమె నిర్వచనం. ఎంచుకున్న రంగంలో అనుకున్న లక్ష్యం నెరవేరడానికి ఆమె పడిన శ్రమ రాజకీయంగా ఎదగాలనుకునే యువతకు ఆదర్శం. ఉన్నత విలువలకు ఆమె వ్యక్తిత్వం నిదర్శనం. ప్రజా సేవ కోసం వ్యక్తిగత జీవితాన్ని ప్రజలకు అంకితం చేయడం ఆమె నిబద్ధతకు తార్కాణం. ఎన్ని కష్టాలొచ్చినా, రాజకీయంగా ఎన్ని ఒడిదొడుకులు ఎదుర్కోవాల్సి వచ్చినా చెక్కు చెదరని ఆమె గుండె ధైర్యం ఒక రాజకీయ సందర్భం. మొక్కవోని దీక్షా, పట్టుదలలు ఆమెకు ఆభరణం. అందుకే విజయం ఆమె ఒడి చేరింది. గెలుపు ఆమెను విజయ తీరాలకు చేర్చింది. రాజకీయ ప్రయాణంలో ఆమె ఉన్నత స్థానంలో నిలిచింది. మొదటి సారి అసెంబ్లీకి ఎన్నికైనా మంత్రి పదవి ఆమె వరించింది. అదృష్టం అండగా నిలిచింది. అవకాశం తోడుగా వచ్చింది. పోరాటం అభయమిచ్చింది. ఉద్యమం రాజకీయ జీవితానికి ఊపిరినిచ్చింది. తెగింపు గెలుపు బాట వేసింది. ధైర్యం ప్రజల మెప్పు సాధించింది. అహంకారం ఆమె ముందు తలదించుకున్నది. ఆధిపత్యం ఆమెకు దాసోహమన్నది. కాలం గిర్రున తిరిగే సరికి రాజకీయాలలో ఆమెను తిరుగు లేని శక్తిగా నిలబెట్టింది. హోం మంత్రిగా వంగలపూడి అనిత అనే నేను అని పోలీసు బాస్‌ను చేసింది.

**సరిగ్గా పది సంవత్సరాల క్రితం వరకు ఆమె ఎవరో ఎవరికీ తెలియదు.**

ఆమె రాజకీయాలలోకి వస్తారని ఆమెకే తెలియదు. ఉపాధ్యాయ ఉద్యోగం వదిలేసి తెలుగుదేశం పార్టీలోకి ఎందుకు చేరిందో తెలియదు. చిన్న వయసులోనే ప్రభుత్వ ఉద్యోగం వదులుకొని రాజకీయాలలోకి ఎవరూ రారు. అవకాశాలు కలిసి వస్తే తప్ప, ఉద్యోగం వదులుకొని పోరాటం చేయడానికి ఎవరూ ముందుకు రారు. కానీ వంగలపూడి అనిత వచ్చారు. వస్తూ వస్తూనే విశాఖపట్నం జిల్లా పాయకరావుపేట నుంచి ఎమ్మెల్యే అయ్యారు. 2019 కొవ్వూరు నుంచి పోటీ చేసి ఓడిపోయారు. పదేళ్ల తర్వాత మళ్ళీ పాయకరావుపేట నుంచి పోటీ చేసి రెండో సారి విజయం సాధించారు. ఆమె ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొలువులో హోం మంత్రి అయ్యారు. రాజకీయాలలో అదృష్టవంతులు కొందరుంటారు. రాజకీయం కొత్తగా చేస్తారు. పోరాటం అందరికన్నా గొప్పగా చేస్తారు. అనూహ్యమైన విజయాలను సొంతం చేసుకుంటారు. అలాంటి వారిలో పాయకరావుపేట పేట ఎమ్మెల్యే, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఒకరు. ఆమె ఒక ఫైర్ బ్రాండ్. తెలుగు దేశం పార్టీలో అతి తక్కువ కాలంలో ఎక్కువ గుర్తింపు పొందిన మహిళా నేత. చాలా తక్కువ సమయంలో ఎక్కువ ప్రాధాన్యత దక్కించుకున్న నాయకురాలు. ఒక దశలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేకంగా మాట్లాడేందుకు ఎంతో మంది నాయకులు తటపటాయిస్తుంటే ధైర్యంగా మాట్లాడిన నాయకురాలు. జగన్ మీద యుద్ధం చేసిన నాయకురాలు. నిత్యం తెలుగు దేశం పార్టీ తరఫున ఐదేళ్ళు నిరంతరం పోరాటం చేసిన నాయకురాలు. అసలు టిడిపి పరిస్థితి 2024 ఎన్నికలలో ఎలా వుంటుందో అని అర్థం కాక అందరూ తలలు పట్టుకుంటున్న సమయంలో బరిగీసి నిలిచిన నాయకురాలు. అప్పటి మంత్రులను తూర్పార పట్టడమే కాదు...నాకూ అవకాశం వస్తుంది. అప్పుడు ఒక్కొక్కరి తాట తీస్తా అంటూ శపథం చేశారు. తాను అనేక సార్లు జగన్ ప్రభుత్వం చేసిన అక్రమాలపై, వైసిపి నాయకుల అరాచకాలపై పిర్యాదులు చేయడానికి వెళ్లినప్పుడు కనీసం కార్యాలయం మెట్లు కూడా ఎక్కనీయలేదు. ఫిర్యాదులు కూడా తీసుకునేవారు కాదు. ఆ రోజే శఫథం చేసింది. ఏ అధికారం చూసుకొని పోలీసులు అడ్డుకుంటున్నారో అదే అధికారంతో డిజిపి ఆఫీసుకు వస్తా...ఏ చేతులతో నైతే నన్ను నెట్టివేశారో అదే చేతులతో సెల్యూట్ చేయించుకుంటా...ఏ డిజిపి కార్యాలయం మెట్లు ఎక్కకుండా అడ్డుకున్నారో అదే కార్యాలయంలోకి మర్యాదలతో తీసుకెళ్ళే రోజు వస్తా! అని కాకతాళీయంగా అన్నారో..ఆవేశంతో అన్నారో, రాజకీయంగా అనాలని అన్నారో గాని అనిత అన్న మాటలు నిజమయ్యాయి. అప్పుడే తదాస్తు దేవతలు దీవించారు. అన్నట్లుగానే హోం మంత్రి అయ్యారు. నిజంగా ఇది ఊహించని పరిణామం. 2019 ఎన్నికలలో కొవ్వూరు నుంచి పోటీ చేసిన అనిత, వైసిపి నాయకురాలు వనిత చేతిలో ఓడిపోయారు. వనిత వైసిపి ప్రభుత్వంలో హోం మంత్రి అయ్యారు. వనిత తర్వాత హోం మంత్రి అనిత అని అప్పట్లోనే అన్నవారు కూడా వున్నారు. అది కూడా నిజమైంది. కాకపోతే ఈసారి హోం మంత్రి అనిత కొవ్వూరు నుంచి కాకుండా పాయకరావుపేట పేట నుంచి పోటీ చేసి గెలిచారు. అందరూ అన్నట్లే 2024లో పాయకరావుపేట నుంచి గెలిచారు. హోం మంత్రి అయ్యారు. తదాస్తు దేవతలు దీవించారు. ప్రజలు శాసన సభ్యురాలిగా ఎన్నుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కొలువులో మంత్రిని చేశారు. ఇక తన పాలన ఎలా ఉంటుందో వైసిపికి చూపించేందుకు అనిత తయారుగా వున్నార్. ఆల్ ది బెస్ట్.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999